18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 13 మార్చి 2025 | పేజీలు 12

## తెప్పపై మలయప్పస్వామి అభయం


8లో



కష్టపడ్డ వారికి మొండి చేయి

## జనసేనలో నాయకుల
# మూడు ముక్కలాట

**గూడూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావం సభ సాక్షిగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో లుక లుకలు బట్ట బయలు అవుతున్నాయి. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి కష్టించి పని చేసిన నాయకులు కార్యకర్తలకు పోటీగా వర్గాన్ని పెంచి పోషించే విధంగా జిల్లా నాయకుల వ్యవహార శైలి ఉండడంతో కిందిస్థాయి నాయకులు మనస్థాపానికి గురౌతున్నారు. పార్టీ కూటమిగా తెలుగుదేశం బిజెపితో కలసి అధికారంలోకి వచ్చినా సంస్థాగతంగా ఎటువంటి మార్పులు లేక పోగా ఉన్న వాళ్లకే వెన్ను పోటు పొడిచే విధంగా గ్రూపులు కడుతుండడంతో పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది. అధికారంలోకి వచ్చినా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టక పోవడంతో క్యాడర్ అంతంత మాత్రంగానే ఉంది. అయితే అధికారం చెలాయిం చేందుకు ముందుకు వస్తున్న నాయకులు పార్టీ క్యాడర్‌ను దృష్టిలో ఉంచుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని మరోసారి తేటతెల్లం అయింది. పిఠాపురంలో నిర్వహిస్తున్న 12వ ఆవిర్భావ సభ సాక్షిగా నాయకుల ఆదిపత్య పోరు బట్టబయలు అయింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న నాయకుడు జనసేన పార్టీ అధి నాయకులతో సాన్నిహిత్యం ఉందన్న కారణం చూపుతూ ప్రతి నియోజకవర్గంలో పెత్తనం చెలాయిస్తున్నట్లు తెల్సింది. పార్టీ కూటమిగా అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అధికార పార్టీలలో ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో

మిగతా 2లో

## అయ్యో... దోమలు బాబోయ్...




ప్రజల రక్తాన్ని జుర్రేస్తున్న ముదురు దోమలు

- నగర ప్రజలే దోమల పాలిట శాపగ్రస్తులు
- మసక పడితే హడలిచస్తున్న నగర ప్రజలు
- దోమల నిర్మూలనపై చర్యలు అంతంత మాత్రమే
- మురుగు కాలువల్లో నీరు నిల్వ వల్ల దోమల అభివృద్ధి
- నగర మురుగు కాలువల్లో టన్నులు కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో ప్రస్తుతం దోమలు రాజ్యాన్ని ఏలుతున్నాయ్.. ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నాయి. నగరంలో దోమల స్వైర విహారంతో ప్రజలు నానా ఇబ్బందులు పడడమే కాకుండా విషజ్వరాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. రాత్రి అయిందంటే చాలు దోమలు నగర

మిగతా 8లో

## జిల్లా కేంద్రంలో దోపిడీ దొంగల హల్ చల్..

- ప్రముఖ దుకాణ యాజమాని ఇంట్లో దూరి కాల్పులకు ప్రయత్నం..
- కాల్పుల్లో ఇద్దరికీ స్వల్ప గాయాలు..
- తక్షణం మేల్కొని పోలీసులకు ఫిర్యాదు చేసిన యాజమాని చంద్రశేఖర్..
- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు రంగ ప్రవేశం..
- పోలీసుల అదుపులో దోపిడీ దొంగలు
- ఉలిక్కిపడ్డ చిత్తూరు నగరం



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగర ప్రజలు గత నెల రోజులుగా దొంగల భయంతో గజగజలాడిపోతున్నారు. గత మాసం నగరంలోని దుర్గానగర్ కాలనీ సమీపంలో



నలుగురు గజదొంగలు సంచరిస్తున్న వీడియోను పోలీసులు విడుదల చేశారు. దాంతో అప్పటినుండి నగర ప్రజలు మరింత భయభ్రాంతులకు గురవుతున్న నేపథ్యంలో బుధవారం వేకువ జామున 6 గంటల 30 నిమిషాలకు జనసంచారం ఉన్న సమయంలో ఆరు మంది గజ దొంగలు నగరంలోని స్థానిక గాంధీ రోడ్డు సమీపంలో గల పుష్ప కిడ్స్ వరల్డ్ దుకాణ యాజమాని చంద్రశేఖర్ ఇంటిపై పడ్డారు. యాజమాని చంద్రశేఖర్ ఉదయం మిద్దపైన గల ట్యాంకులో నీటిని చూడడానికి వెళ్లిన సమయంలో ఈ గజ దొంగలు ఇంటిలోకి చొరబడి చంద్రశేఖర్ భార్య పిల్లలను పక్కా ప్రణాళికతో

మిగతా 5లో

## బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి 20 వరకు నిర్వహించనున్న బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బి.పి.ఎస్.) 2019, లేఅవుట్ రేగులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్.)–2020లో పెండింగ్‌లో వున్న దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి, టిడిఆర్‌లపై అవగాహన కల్పించనున్నామన్నారు. 20వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



### రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (గురువారం)
సెహరి : 5.07 (శుక్రవారం)

# ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం

**వాకాడు మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను వాకాడు అశోక పిల్లర్ సెంటర్ వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసి 15 సంవత్సరాలు పూర్తయిన ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి మండల వైఎస్సార్సీపి కమిటీ పూలమాలవేసి పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి పనులు దామోదర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వాకాటి జనార్ధన్ రెడ్డి, ఏనుగు సుధాకర్ నాయుడు, వాకాటి రవి కుమార్, పాపా రెడ్డి కోదండ రామిరెడ్డి, సర్పంచ్ విజయరెడ్డి, బందెల వెంకటయ్య తదితరులు ఉన్నారు. అనంతరం అశోక పిల్లర్ సెంటర్ సమీప వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు.



# గరుడ వాహనంపై కోదండరామ స్వామి

**శాంతిపురం, మేజర్ న్యూస్:** రాళ్ళబూదుగూరులో భక్తానుగ్రహం కొరకు వేంచేసియుండు శ్రీ కోదండరామస్వాములవారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా 6వ రోజు ఉదయం మోహిని తిరుకోలు నిర్వహించారు. కోదండరామ స్వామి గరుడ వాహనంపై విశేష అలంకారంలో రాళ్ళబూదుగూరు గ్రామపురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. తదనంతరం సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా జరిపించారు. బుధవారం నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లకు ఉభయ దారులుగా శ్రీనివాస తిరునారాయణ బట్టర్ వారి కుటుంబీకులు, బి ఆర్ వరదరాజన్ వారి కుటుంబీకులు, వాల్మీకి సంఘం, జ్యోతినగర ఆర్యవైశ్య సంఘం రాళ్ళబూదుగూరు మరియు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, విజయ్ కేవిబి వారిచే జరిపించడం జరిగింది. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం, భాణ వేడుకలు నిర్వహించారు. భక్తులు గరుడవాహనంపై కోదండ రామస్వామి సుందర రూపాన్ని దర్శించి తరించారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జి.ఎస్.ఆర్ విద్యార్థి

**గూడూరు రూరల్. మేజర్‌న్యూస్:** గూడూరు జి.ఎస్.ఆర్ మున్సిపల్ హై స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ రాష్ట్రస్థాయి కబడ్డీ అసోసియేషన్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల హెడ్మాస్టర్ మధుసూదన్ రావు తెలిపారు. ఈనెల 7వ తేదీన కావలిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ ఎంపిక పోటీలలో హర్షవర్ధన్ తన ప్రతిభను నిరూపించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 14, 15, 16 తేదీలలో కడప జిల్లాలో నిర్వహించబడనున్నాయి. విద్యార్థి ఎంపిక కోసం కృషి చేసిన మ్యాజిక్ బస్ ఫౌండేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్. వెంకటసుబ్బయ్య మ్యాజిక్ బస్ ఫౌండేషన్ కోచ్ లతలను అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులు మా పాఠశాల నుండి రాణించాలని ఆశిస్తున్నట్లు హెడ్మాస్టర్ తెలిపారు.



# ఘనంగా వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోట, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం కోట పట్టణంలోని క్రాస్ రోడ్‌లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి వైయస్ఆర్ కాంగ్రెస్ శ్రేణులు పార్టీ పూలవేసి నివాళులు అర్పించారు.భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన పార్టీ వైసీపీ అనీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో కోట మండల వైస్సార్సీపీ నాయకులు ఉప్పల ప్రసాద్ గౌడ్, వేమారెడ్డి సునీల్ రెడ్డి, సన్నారెడ్డి సుబ్బరాఘవ రెడ్డి, చిల్లకూరు సాయి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాహనాల చలానాలపై పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** వాహనాలకు అధికారులు విధించిన జరిమానాలను సకాలంలో చెల్లించి సహకరించాలని పట్టణ సిఐ శేఖర్‌బాబు కోరారు. పట్టణంలో తిరుగుతున్న వాహనాలలో నిబంధనలు అతిక్రమించిన సమయంలో విధించిన జరిమానాలు చెల్లించక పోవడం నేరమన్నారు. నెలల తరబడి జరిమానాలు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. జరిమానాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వాహనదారులు పోలీసుల చర్యతో తలలు పట్టుకుంటున్నారు. అప్పట్లో 100 రూపాయలు జరిమాన విధించగా సకాలంలో చెల్లించక పోవడంతో 500 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన చెంతున్నారు. దీనికితోడు జరిమానాలు విధించినా దర్జాగ తిరుగుతున్నవాహనాలపై ఇటీవల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం మార్చి నెల కూడ కావడంతో పాత జరిమానాలు కట్టించేందుకు పోలీసులు ప్రత్యే డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పోలీసుల తనిఖీలతో పట్టణంలోకి వస్తున్న ఆటోవాలాలు హడలి పోతున్నారు. పట్టణ వలయాధికారి శేఖర్‌బాబు మాట్లాడుతూ వాహనదారులు గతంలో విధించిన జరిమానాలను వెంటనే చెల్లించి సహకరించాలని కోరారు. దీనికతోడు పట్టణంలో ట్రాఫిక్ కష్టాలకు కారణం అవుతున్న వాహనాలపై కఠిన చర్యలు తప్పవని నిబంధనలు పాటించాలన్నారు.



# జనసేనలో నాయకుల మూడు ముక్కలాట

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరించేందుకు పిఓసి (పాయింట్ ఆఫ్ కాంటాక్ట్)లను నియమించారు. గత తొమ్మిది నెలలుగా ఆయా నియోజకవర్గాల్లో సంబందిత శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనికతోడు గ్రామాలలోని తమ పార్టీ నాయకులకు అధికారంలో భాగస్వామ్యం ఉండే విధంగా శాసనసభ్యలుతో కలసి ముందుకు సాగుతున్నారు. అయితే 12వ ఆవిర్భావ సభ ఆక్షిగా జిల్లాకు బాధ్యతలు చేపట్టిన ముఖ్య నాయకుల సన్నిహితుడంటూ ప్రతి నియోజకవర్గంలో వర్గం ఏర్పాటుకు బీజం వేశారు. ఆ నాయకుడు ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లోని శాసనసభ్యులకు ఫోన్ చేసి పిఓసిలను కాదని తాను సూచించిన వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నట్లు తెల్సింది. దీనిపై జనసేన పార్టీ ఏర్పాటు నుంచి కష్టించి పని చేస్తున్న నాయకులు వ్యవతిరేకిస్తున్నా తాను నియమించిన నాయకులతో కలసి పని చేయాలని పేర్కొన్నట్లు తెల్సింది. దీనిపై ఆ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా తాము ప్రత్యేక వర్గంగా పయనిస్తామే తప్ప వారితో కలిసేది లేదని అధిష్టానంకు సూచించినట్లు తెల్సింది. దీనికితోడు ఆవిర్భావ సభకు నియోజకవర్గాల్లో ఉన్న పిఓసిలను కాదని ఇతరులకు బాధ్యతలు అప్పగించి వాహనాలు కేటాయించడం విశేషం. దీంతో ఇప్పటి వరకు పార్టీ కోసం కష్ట పడి పని చేసిన నాయకులు, కార్యకర్తలు కినుక వహించినట్లు తెల్సింది. తామే స్వంత వాహనాల్లో పిఠాపురంకు బయలుదేరి వెళ్లినట్లు తెల్సింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని ఆవిర్భా సభకు వచ్చే ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 12 వసంతాలు పూర్తైనా పురిటి కష్టాలు దాటని జనసేనలో అపుడే అధికార వ్యామోహం నాయకులకు తలనొప్పిగా మారింది. అధిష్టానం ఈ వ్యవహారంలో ఏ విధంగా చర్యలు తీసుకుని పార్టీలో సమన్వయం సాధిస్తారో చూడాల్సి ఉంది.

# అతివేగం ప్రమాదకరం.. వేగ నియంత్రణపై పరిశీలన : డీఎస్పీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** రహదారి భద్రతపై అవగాహనలో భాగంగా చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై స్పీడ్ గన్‌తో వాహనాల వేగంను డిఎస్పి గీతాకుమారి పరీక్షించారు, బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాలకు మూల కారణం అతివేగంతో పాటు తాగి వాహనాలు నడపడం సెల్ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవ్ చేయడం ప్రధానమని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించక పోవడమేనని వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవడం ద్విచక్ర వాహనదారులైతే హెల్మెట్లు ఉపయోగించడం వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవడం లాంటివి చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం తగ్గుతుందని పేర్కొన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని లేని పక్షంలో జరిమానాలు వేసి వదిలే ప్రసక్తే లేదని ఇకపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలియజేశారు. తనిఖీల్లో చిల్లకూరు ఎస్ఐ సురేష్‌బాబు సిబ్బంది ఉన్నారు.





# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో మోర్ల శ్రీనివాసులు (45) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం సాయంత్రం గూడూరు మండల పోటుపాళెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు శ్రీకాళహస్తికి వెళ్లి తిరిగి వస్తూ నెలబల్లి రెట్టపల్లి గ్రామం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన అత్యవసర సమయంలో సమాచారం అందిచ్చే ఎస్ఓఎస్ స్థంబంని ఢీకొన్నట్లు తెలిపారు. ప్రమాదంలో వాహనదారుడు అక్కడకక్కడే మృతి చెందారు. ఆ సమయంలో చిల్లకూరు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న డిఎస్పి గీతాకుమారి అక్కడకు చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ సురేష్‌బాబు సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రేపు జిల్లా ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా శాఖ ఎన్నికలను రేపు 14వ తేదీ శుక్రవారం తిరుపతి నందు గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణంలో గల సమావేశపు మందిరంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు జి కోటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఎన్నికలను చిత్తూరు జిల్లాకు సంబంధించి పాత జిల్లా పద్ధతిలోని ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా రాష్ట్ర నాయకులను పరిశీలకులుగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలు తిరుపతిలో జిల్లా ఫార్మసిస్ట్ సభ్యుల సమక్షంలో నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుందని ఈ ఎన్నికల్లో జిల్లా పరిధిలోని ప్రతి ఒక్క ఫార్మసిస్ట్ సభ్యులు తప్పకుండా హాజరై నూతన కమిటీని ఎన్నుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నాదముని తోపాటు రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు అరుణ్ సెల్వ కుమార్ లను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గం నుండి ఎం.శ్రీహరి, పి నరసింహులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫార్మసిస్ట్ కార్యవర్గ సభ్యులు నరేష్, నాగేంద్ర, రమేష్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** సంపాదనలో లేని సంతృప్తి నిస్వార్థంగా సేవ చేయడంలోనే ఉంటుందని ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మగ్ధూమ్ మొహిద్దీన్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్‌లో ఎంఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 786 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దర్గా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుషేక్ రియాజ్ అహ్మద్, బీఎస్పీ సీనియర్ నాయకులు నాశిన భాస్కర్ గౌడ్, ఇన్సాఫ్ సమితి సలహాదారులు ఎండీ.అన్వర్ బాష, మత గురువు మౌలానా షఫీ, షేక్ జమాలుల్లా పవిత్ర రంజాన్ మాసంలో పవిత్ర కార్యక్రమాన్ని పదహారేళ్లుగా నిర్వహిస్తున్న ట్రస్ట్ ఫౌండర్ మగ్ధూమ్ సేవలను కొనియాడారు. ప్రగతి సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ఈద్గా యూత్ అసోసియేషన్ అధ్యక్షులు షబ్బీర్ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యమంలో సన్మాన గ్రహీతలు షేక్ రియాజ్ అహ్మద్, నాసిన భాస్కర్ గౌడ్, హారున్ రషీద్ హజరత్, షేక్ జమాలుల్లా, కడివేటి చంద్ర శేఖర్, మొహమ్మద్ బాసిత్ షేక్ షబ్బీర్, ఎండి. అన్వర్ భాయ్, షేక్ అబ్రారుల్ హక్, షఫీ మౌలానా, ఎల్ వి. సుబ్బయ్య, షేక్ మహబూబ్ బాషా,షేక్ షంషుద్దీన్, షేక్ అన్వర్, సయ్యద్ మస్తాన్ బాషా, షేక్యస్దాని, షేక్ నజీమ్, షేక్మస్తాన్ సాహెబ్ లతోపాటు సంస్థ కార్యదర్శి మొహమ్మద్ అమృద్దీన్, గౌరవ అధ్యక్షురాలు మొహమ్మద్ ఫరీనా, సలీం, బాబు, అర్షద్, జమీర్, షేక్ కాలేషా, కరీముల్లా, గయాజ్, గోల్డ్ నాజర్, ఇబ్రహీం, మున్నా పాల్గొన్నారు.



## గ్రామ సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ శ్రీనివాసులు బుధవారం సందర్శించారు. గ్రామ సచివాలయానికి సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఉద్యోగుల పనితీరును కూడా పరిశీలించారు, గ్రామంలో జరుగుతున్న పి.4 సర్వే, వర్క్‌ఫ్రం హెూం సర్వేలు ఎంతవరకు వచ్చి ఉన్నాయోసిబ్బందిని అడిగి తెలుసుకుని వెంటనే సకాలంలో పూర్తి చేసి మండలాన్ని జిల్లాలో ప్రప్రథమంగా నిలపాలని సిబ్బందిని ఆదేశించారు. రాబోయే వేసవి కాలం ఎండ తీవ్రత దృష్ట్యా గ్రామంలో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అలాగే గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పరిశుద్ధత పాటించవలసిందిగా గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక గారికి సూచించారు. డిజిటల్ అసిస్టెంట్ జితేంద్ర, మహిళా పోలీస్ అమరావతి ,ఏఎన్ఎం నాగమణి,వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న పాల్గొన్నారు.



## గాయపడ్డ చిన్నారికి ఎంపీడీఓ పరామర్శ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని దరఖాస్తులో వీధి కుక్క దాడిలో గాయపడ్డ ఐదేళ్ల చిన్నారిని స్థానిక ఎంపీడీఓ మనోహర్ గౌడ్ బుధవారం పరామర్శించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి గురవయ్యతో కలిసి చిన్నారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడుగు తెలుసుకున్న ఎంపీడీవో చిన్నారి ఆరోగ్యం మెరుగుపడేంత వరకు స్థానిక వైద్య సిబ్బంది అందుబాటులో సేవలు అందించాలన్నారు. ఆయన వెంట స్థానిక ఏఎన్ఎం హైమావతి ఉన్నారు.

## యువత పోరు ర్యాలీలో పాల్గొన్న వాకాటి, మాచిరెడ్డి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన యువత పోరు ర్యాలీలో గూడూరు నియోజకవర్గ కల్చరల్ వింగ్,యువత అధ్యక్షులు చిట్టమూరు మండలానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు వాకాటి అశ్విన్ రెడ్డి, మాచిరెడ్డి సుధీర్ రెడ్డిలు పాల్గొ న్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో యువతపోరుర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న వారు తెదేపా అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కల్లబొల్లి హామీలతో అధికారంలోకి వచ్చిన తెదేపా అమలులో చిత్తశుద్ధి లేకపోవడంపై విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.




## పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని జయించాలి



**కోట, మేజర్‌న్యూస్:** పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని జయించాలని తెలుగుదేశం పార్టీ కోట మండల ఎస్సీసెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి పేర్కొన్నారు.కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని గోవిందపల్లి జడ్పీ స్కూల్‌లో బుధవారం సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుమూరు మురళి ఈనెల 17 నుంచి జరగనున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. తిరుమూరు మురళి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించాలన్నారు. తద్వారా మంచి మార్కులు సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గౌరవభావాన్ని కలిగి ఉండాలని సూచించారు. తాము కూడా ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించామని, ఇదే పాఠశాలకు గౌరవ అతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పాశిం సహాయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు న్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో ఈ పాఠశాలకు విద్యా వాలంటీర్ ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలకు రక్షణ గోడ నిర్మాణం కొరకు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనోక్, కొత్తపట్నం పంచాయతీ టిడిపి బిసి బీసీ నాయకులు చెన్నపట్నం సీనయ్య , దక్షాది బాబు ఆధ్వర్యంలో మంజు ఫ్యాన్సీ దేవి సింగ్, ఆర్.నగేష్, షేక్ షఫీ పాల్గొన్నారు.

## జాతీయ అర్చరీ పోటీలకు ఎల్ఎపి విద్యార్థులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** జాతీయ ఆర్చరీ పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థులను ఎల్ఎపి(లిటిల్ ఏంజల్స్ పబ్లిక్ స్కూల్) కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల విజయవాడలో జరిగిన అంతర్ జిల్లాల అర్చరీ పోటీల్లో అండర్-10 విభాగంలో పి లక్ష్మి షణ్ముఖ మనదీప్, అండర్-13 ఇండియన్, కాంపౌండ్ రౌండ్ విభాగంలో కె.లోహిత్ కుమార్ యాదవ్, పి చంద్ర తేజ రికర్వ్ విభాగలో కె చరిత్ జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 20 నుండి 29వ తేదీ వరకు గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీలో జరగనున్న ఆతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొంటారన్నారు.



## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చిల్లకూరులో వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, కాటూరు శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, 2004 నుండి 2009, 2019 నుండి 2024 వరకు జరిగిన వైస్.రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిల పరిపాలన గుర్తు చేసుకోవడం జరిగింది. రాబోయే రోజుల్లో వైసీపీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేసి మళ్ళీ వైస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాజన్న రాజ్యాన్ని చూసే విధంగా గెలుపుకు అంకిత భావంతో పని చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ మేధావి వర్గ ఫోరమ్ కన్వీనర్ నందవరం సుబ్బారావు, సీనియర్ న్యాయవాది కోకోలు చంద్రశేఖర్, వై సనత్ కుమార్ రెడ్డి, శివా రెడ్డి కొట్టు గురునాదం, రవి. రఘు, సాయి, బాలాజీ, ప్రవీణ్, అరుణ్ బాబు వెంకటేశ్వర్లు, మాతయ్య, చాన్, తదితరులు, పాల్గొన్నారు.




## గూడూరులో పార్టీ ఆవిర్భావ వేడుకలు దూరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ వేడుకల కూడ నిర్వహించ లేని దుస్థితికి పార్టీ నాయకత్వం చేరిందని ఆపర్టీ నాయకులే వాపోతున్నారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో యువత పోరుతోపాటు పార్టీ ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించాలని అధిష్టానం ఆదేశించింది. అయితే గూడూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో కార్యక్రమం నిర్వహించక పోవడం చర్చనీయాంశంగా మారింది. యువత పోరు కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రకు తరలి వెళ్లామని చెపుతన్న నాయకులు నియోజకరవ్గ కేంద్రంలో కనీసం పార్టీ ఆవిర్భావ వేడుకలు కూడ నిర్వహించక పోవడంపై కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెదవి విరుస్తున్నాయి. నియోజకవర్గంలో వైసిపిలో రాజకీయ శూన్యత నెలకొందని అభిప్రాయ పడుతున్నారు. అధిష్టానం దీనిపై దృష్టి పెట్టాలని పార్టీ వర్గాలు కోరుతున్నాయి.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు మంజూరు చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజిఎన్ఆర్ఇజిఎస్)లో చేసిన పనులకు నిధులు విడుదల చేయాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభి వృద్ధి శాఖ కమిషనర్ విఆర్ కృష్ణ తేజను కలసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలసిన ఎంఎల్ఏ నియోజకవర్గంలో దాదాపు రూ.3 కోట్లకు పైగా నిధులతో సిమెంట్ రహదారులు, మురుగు కాలువలు నిర్మించినట్లు తెలిపారు. నాలుగు నెలలుగా చేసిన పనులకు బిల్లులు రాక చిన్నస్థాయి నాయకులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ పథకంలో మంజూరు చేసిన నిధులతో ఎన్నో పనులు జరుగుతున్నాయని తెలిపారు.



## వెందోడు భూ సమస్యలను పరిష్కరించండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్‌కమిటీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులైన ఏసు పాకు పెంచలయ్య మంగళవారం తహసిల్దార్‌ను కలిసి గూడూరు మండలంలోని వెందోడు గ్రామానికి చెందిన ఎస్సీ (మాల, మాదిగ) కులానికి చెందిన 27 కుటుంబాలకు (2014- 2019) మధ్యకాలంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ప్రస్తుత గూడూరు శాసనసభ్యులు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిరుపేద దళిత కుటుంబాలైన మాల, మాదిగలకు 27 మందికి సిజెఎఫ్ఎస్ పట్టాలు మంజూరు చేశారు. కానీ అప్పటినుంచి ఇప్పటివరకు వారికి సదరు భూములు ఎక్కడ ఉన్నాయో ఎవరికి తెలియదు. వారి భూములు సర్వేచేయించి, హద్దులు చూపించి వారికి సదరు భూములు మంజూరు చేయాలని తహసీసిల్దార్‌ను కోరారు.

## జగన్‌ను కలిసిన సుబ్రహ్మణ్యం రెడ్డి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చిట్టమూరు మండలం



గుణపాటిపాలెంకు చెందిన ఎస్వి సుబ్రహ్మణ్యం రెడ్డి బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. బుధవారం వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో తాడేపల్లిలో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి కట్టబెట్టిన జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే వరకు ఆలు పెరగకుండా ఆయన ఆశయాలకు అనుగునంగా ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వై.ఈశ్వర ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ పటిష్టతే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తామన్నారు.

## అదాని ఫౌండేషన్‌చే పశువుల సంరక్షణపై శిక్షణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పశువుల సంరక్షణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, స్థిరమైన అభివృద్ధి సాధించడంలో పాడి పరిశ్రమ ప్రాముఖ్యతను పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల వివరించారు. మంగళవారం అదాని ఫౌండేషన్, అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, పశుసంవర్ధక శాఖ (ముత్తుకూరు) మరియు కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (కెఎఫ్‌పిసి) సంయుక్తంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోర్టు పరిధిలోని గ్రామాల్లో నిర్వహించాయి. రైతులకు ఆధునిక, స్థిరమైన పశుసంవర్ధక విధానాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం రూపొందించామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆధునిక పద్ధతుల్లో పశువుల పెంపకం, వ్యాధి నివారణ, పోషణ నిర్వహణ, అభివృద్ధి విధానాలు, పాల ఉత్పత్తి మెరుగుపరిచే ఉత్తమ విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారులు డా. రాజలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ నుండి హాజరయ్యి, పశువుల ఆరోగ్యం, పోషణ, వ్యాధుల నివారణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ఆధునిక పశుసంవర్ధక పద్ధతులపై అవగాహన కల్పించడానికి ఆదాని ఫౌండేషన్ సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. అదాని ఫౌండేషన్, దీని భాగస్వామి సంస్థలు, గ్రామీణ సముదాయాలను బలోపేతం చేసేందుకు, వ్యవసాయ, పశుసంవర్ధన రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు తమ కట్టుబడి ఉంటామని ప్రతినిదులు పునరుద్ఘాటించాయి.



# కుప్పంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలి

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలనీ మండలి సమావేశంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కోరారు. ఈ సంధర్భంగా మండలి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రిపుల్ ఐటి ఇప్పటికే కడప, శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలులో ఉన్నాయి. చిత్తూరులో ట్రిపుల్ ఐటి లేదని వాటిని చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో సుమారు 600 పైచిలుకు ఎకరాల్లో ద్రావిడ విశ్వవిద్యాలయం నెలకొని ఉందని, అందులో ట్రిపుల్ ఐటి ఏర్పాటుచేసి చిత్తూరు, అన్నమయ్య జిల్లా వాసులకు ట్రిపుల్ ఐటి విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మండలి సమావేశంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కోరారు.



# నెలాఖరు లోపు వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ పూర్తి చేయాలి

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వెబ్ ల్యాండ్ కరెక్షన్ పై దృష్టి పెట్టాలని మరియు నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీతో కలిసి సర్వే శాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా రెవిన్యూ సంబంధిత అంశాలే అర్జీలుగా వస్తాయని,సర్వేకు సంబంధించిన సమస్యలు కూడా ఎక్కువగా వస్తున్నాయని క్షేత్రస్థాయిలో వీఆర్వోలు ,సర్వేయర్లు బాధ్యతాయుతంగా పనిచేయడం ద్వారా సమస్యల పరిష్కారం త్వరగా జరుగుతుందన్నారు. ఈ నెలాఖరు లోపు వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ అన్ని పూర్తి చేయాలని తెలిపారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ లో సంబంధిత రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అనుభవంలో ఉన్న వారి వివరాలు అన్ని పరిశీలించిన పిదప కరెక్షన్స్ పూర్తి చేయాలన్నారు.వీఆర్వోలు సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పనిచేస్తూ వారి పరిధిలో గల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా నోషనల్ ఖాతా రెగ్యులరైజేషన్, మ్యూట్షన్ సంబంధిత సర్వే అంశాలకు సంబంధించి మండలాల వారీగా కలెక్టర్, జెసి సమీక్షించారు. ఈ సమావేశంలో సర్వే శాఖ ఏడి జయరాజ్, జిల్లా నోడల్ ఆఫీసర్ గణేష్,అన్ని మండలాల విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల గృహ నిర్మాణాలకు అదనంగా ఆర్థిక సహాయం

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి ఎస్‌టి బిసి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి చేయూతనిస్తూ అదనపు సాయంగా రూ.50 వేల నుండి ఒక లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, రెవిన్యూ సమస్యల పరిష్కారం, కుప్పం అభి వృద్ధి, తాగు నీటి సమస్యలపై జిల్లా కలెక్టర్ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి, బి సి వర్గాల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందించేలా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఎస్.సి, బి.సి లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్.టి లబ్ధిదారులకు రూ.75వేలు నుండి ఒక లక్ష వరకు అదనపు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎస్.సి, ఎస్.టి, బి.సి లకు సంబంధించి 17,800 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తామని, ఇంటి నిర్మాణాలు పూర్తి చేయడానికి రూ.1.20 కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణాల పురోగతి పై మార్చి 15 నుండి సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 2024 తరువాత ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన వారికి త్వరితగతిన బిల్లుల చెల్లింపు చేయడం జరుగుతుం దన్నారు. జిల్లాలో ఎక్కువ సంఖ్యలో డికెటి పట్టాలు, వెబ్ ల్యాండ్ సక్రమంగా నిర్వహించకపోవడం కారణంగా రెవెన్యూ సమస్యలు అధికంగా ఉత్పన్నమ య్యాయని, రెవెన్యూ అంశాల పై, రీ సర్వే సమస్యల పరిష్కారానికి రెండు విధాల గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ లో భాగంగా భూ సమస్యలు, మ్యుటేషన్స్, సర్వే నెంబర్, రీ సర్వే సమస్యలు, దాదాపు 10 వేల వినతులు అందాయని, వినతులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, క్షేత్ర స్థాయిలో సిబ్బంది పరిశీలించి 1500 వినతులు పరిష్కరించామని తెలిపారు. వెబ్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్, ఆర్ డి ఓ కార్యాలయానికి స్వయంగా వెళ్లి పరిష్కరించేలా సూచనలు చేయడం జరిగిందని, తద్వారా 45 రోజులలో అధిక శాతం సమస్యల పరిష్కారం చేయడం జరిగిందన్నారు. రానున్న 3 నెలాలు చాలా కీలకం అని, నీటి ట్యాంక్ తో అవసరం లేకుండా నీరు అందించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

# మహా కుంభాభిషేకానికి రండి

**- దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త సి.కె లావణ్య బాబు**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. మార్చి 15 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు జరుగు శ్రీ పోనియమ్మ గ్రామ దేవత మహా కుంభాభిషేక మహోత్సవము ఈనెల 18 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు శ్రీ షిరిడి విశ్వ సాయి బాబా చారిటబుల్ ట్రస్ట్ తరపున నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికలను బుధవారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు కి అందజేసి, ఈ మహోత్సవ కార్యక్రమం లో తప్పక పాల్గొన వలసిందిగా ఆహ్వానించి సన్మానించిన శ్రీ పొన్నియమ్మ దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త సి.కె లావణ్య బాబు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమ కమిటీ ఏర్పాటు

**- నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పని ప్రదేశాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. వేధింపుల నిషేధం, నియంత్రణ, పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీవోఎస్ హెచ్ చట్టం మేరకు నగరపాలక పరిధిలో మహిళా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. బుధవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, ఇతర సమస్యలను నివారించడం, నియంత్రించడంలో భాగంగా పీవోఎస్ హెచ్ చట్టంలో భాగంగా కార్యాలయంలోని మహిళా అధికారులు, ఎన్జీవో, మహిళా న్యాయవాదితో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటీ నెలలో ఒకసారి సమావేశమై మహిళల నుంచి అభిప్రాయాలను, ఫిర్యాదులను స్వీకరిస్తుందన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో విధులు నిర్వహించేందుకు వీలుగా కమిటీ విధులు నిర్వహిస్తుందన్నారు. ఏసీపీ సుభప్రధ, ప్రిసైడింగ్ అధికారిగా, డీఈఈ టి. శ్రావణి కన్వీనర్ గా, సీనియర్ అసిస్టెంట్ వి.తనూజ, ఎన్జీవో నుంచి ఐహెచ్ఆర్పీసీ కార్యదర్శి శోభారాణి, న్యాయవాది పి.నిషిత సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా పి.లోకేష్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సర్వీసెస్, గ్రూప్-1 అధికారులపై

# రాజకీయ కక్ష సాధింపు తగదు : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చింది మొదలు ఆల్ ఇండియా సర్వీసెస్, గ్రూప్-1 అధికారులపై జరుగుతున్న కక్ష సాదింపు చర్యలపై వైఎస్సార్సీపీ తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి బుధవారం లోక్‌సభ జీరో అవర్ సమయంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. జూన్ 2024 నుండి అనేక మంది అధికారులకి ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండా వారిని వేదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లార. ఈ విషయంలో పూర్తి స్పష్టత కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అదికారం చేపట్టాక ఆల్ ఇండియా సర్వీసెస్, గ్రూప్-1 అధికారులపై ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, ఎన్ని డిపార్ట్‌మెంటల్ విచారణలు ప్రారంభించబడ్డాయి, పరిశీలనలో ఉన్నాయి, ఎలాంటి పోస్టింగ్ లేకుండా వేచి ఉన్న అదికారుల వివరాలు స్పష్టం చేయాలని కోరారు. అధికారులపై వేధింపులను నివారించేందుకు, అనవసర ప్రతీకార చర్యలకు గురికాకుండా ఉండేందుకు ఎలాంటి చట్టపరమైన పరిరక్షణలు ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో అధికారులు బాధితులుగా మారడం శోచనీయమనీ విచారం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, పారదర్శకతను పాటించి, అధికారుల గౌరవాన్ని కాపాడాలని, అలాగే ప్రజాప్రభుత్వ వ్యవస్థలో వారి నైపుణ్యం, నాయకత్వ సామర్థ్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నగరి పోలీస్ స్టేషన్ పరిధిలో

# అసాంఘిక కార్య కలాపాల నిర్మూలనతో పాటు ట్రాఫిక్ రెగులేషన్

**- వేగ నియాంత్రరణకు ప్రత్యేక దృష్టి**
**- నగరి ఇన్స్పెకషర్ విత్రకమ్**



**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిలా యస్. పి మణికంఠ చాందోలు ఆదేశాల మేరకు నగరి సబ్-డివిజ్ పోలీస్ అధికారి సయద్ మహమద్ అజీజ్ అధ్య రంలో నగరి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు, వేగ నియంట్రరణ కోసం ప్రజల సహకారంతో బారికేడ్లు ఏర్పాటు చేయడం జరుగుతంది. అందులో భాగంగా నగరి డీఎస్పీ ఆధ్వర్యంలో నగరి పట్టణంలో వేగ నియంట్రరణ కోసం మునిపల్ ఆఫీసు మరియు స్టేట్ బ్యాంక్ వద్దమొబైలు బారికేడ్ లు ఏర్పాటుచేయడం జరుగుతంది. పట్టణంలో ట్రాఫిక్ దృష్టిలో వంచుకొని, టవర్ క్లాక్ జంక్షన్ నుండి ఓం శక్త గుడి వైపు గావెళ్ళే తిరుపతి, పుత్తూరు, ఇరర బస్సులను ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు మరియు మధ్యాహ్నం3 గం నుండి రాత్రి 9 గంట్లవరకు నాగలాపురం రోడ్డుమీదుగా మళ్లించడం జరిగింది త్వరలో పట్టణం లోని ప్రధాన ప్రదేశాలలో వన్ సైడ్ పార్కింగ్ ఏర్పాటుచేయడం జరుగుతంది. ప్రజలకు సాంకేతిక పైన అవగాహన కలిగించి వారి ద్వారా ముఖ్యమైన ప్రదేశంలో సి సి కెమరా ఏర్పాటు చేసి దొంగతనాల నివారణ కు ప్రత్యేక చర్యలు చేయడం జరుగుతుంది. మహిళల పైన జరుగు నేరాలు మరియు సైబర్ క్రైమ్‌ల పైన త్వరలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతంది. నగరి పోలీస్ స్టేషన్ పరిధి లోని మునిసిపాలిటీ, రూరల్ మండలాలలోని అక్రమ రవాణా, గంజాయి వ్యాపారం, గంజాయి వాడకం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. నగరి పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారా బహిరంగ ట్రపదేశాలలో మద్య సేవించడం అతివేగంగా వాహనాలు నడపడం, అట్రకమ రవాణాలు అసాంఘిక కార్యకలాపాలపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది.



# దువ్వాడ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం శ్రీకాళహస్తి డిస్పీకి జనసేన పార్టీ నాయకులు పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా దూషిస్తూ 50 కోట్లు తీసుకుంటున్నాడు అని అలాగే జనసేన కార్యకర్తలను సైకోలు అని మాట్లాడటం తగదు అని చెప్పారు.ఓడిపోయిన వైసీపీ నాయకులే ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ ని దూషించడం వల్లనే మేము ఒడిపోయాము అని బహిరంగంగానే చెప్పుకుంటున్నారు అని, కానీ ఇంకా కొంత మంది నాయకులకు బుద్ధి రాలేదు అని,ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే జనసైనికులు అందరూ తగిన శాస్తి చేయవలసి ఉంటుంది చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్ ,గరికపాటి చంద్ర, చిరంజీవి, అరిగల వేణు,పగడాల ప్రతాప్, ఢిల్లీ బాబు. మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వాణిజ్య పంటల సాగు వైపుకు మరల్చండి : చిత్తూరు కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో వరి, చెరకు, మామిడి పంటతో పాటు లాభసాటి వాణిజ్య పంటలు సాగు వైపు రైతుల దృష్టి మరల్చాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల సమన్వయంతో ఖరీఫ్ -2025 కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రకృతి వ్యవసాయం పంట ఉత్పత్తుల స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు వరి, చెరకు, మామిడి మొదలగు పంటల పై ఆధారపడి ఉన్నారని, చాలా కాలం నుండి ఒకటే రకమైన పంటను పండిస్తున్నారన్నారు. దీని ద్వారా పంట దిగుబడి తగ్గి నష్టపోతున్నారన్నారు. పంట మార్పిడి విధానం, బహుళ పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాల సరఫరా, భూసారం, ప్రభుత్వ పథకాలు తదితర అంశాల పై గ్రామ స్థాయిలో మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రైతుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఖరీఫ్ -2025 కార్యాచరణ పై ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను రైతులకు వివరించి ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 2024-25 సంవత్సరంలో ఇప్పటి వరకు 37,861 మంది రైతులచే 41,127 ఎకరాల ప్రకృతి వ్యవసాయ సాగు సాధించామన్నారు. జిల్లాలో ప్రధానంగా పండిస్తున్న వరి, చెరకు, మామిడి పంటలతో పాటు అరటి, బొప్పాయి, పనస వంటి వాణిజ్య పంట సాగు వైపు రైతుల ఆలోచన మార్చే విధంగా కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. గ్రామాలలో నిరుపేద, పేద కుటుంబాల రైతుల మెరుగైన జీవనోపాధుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉద్యాన పంటల సాగు, లాభాలను రైతులకు వివరించి గ్రామాలలో కొంత శాతం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని, ప్రారంభ దశలో ఆశించినంత దిగుబడి, లాభాలు రాకపోయినా భవిష్యత్తులో అధిక దిగుబడి, లాభాలను రైతులు చూడవచ్చున్నారు. బిందు, తుంపర సేద్యం విధానం ద్వారా జిల్లాలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళికృష్ణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి, రైతులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు తెలుగుదేశం పెద్ద పీట

**- మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత**
**- శ్రీకాళహస్తి తెలుగు మహిళలు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందని శ్రీకాళహస్తి తెలుగు మహిళలు అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిని సమర్ధవంతంగా నడిపే మహిళ, రాజకీయాల్లో మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని గుర్తు చేశారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు మహిళలు ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారన్నారు. మహిళలు పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారు. దీనికి కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2025 -26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి రూ.4332 కోట్లు కేటాయించారుని తెలిపారు. 2025 -26 రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేకించి మహిళలు బడ్జెట్ అన్నారు. మహిళలు సంక్షేమానికి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడి రాష్ట్రంలో మహిళలు సాధికారతకు బాటలు వేస్తుందని చెప్పారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో మహిళలు ఉన్నారన్న సంగతే మరిచి బడ్జెట్ లో వారికీ అన్యాయం చేశారని చెప్పారు. కేటాయింపు నిధులన్నీ కమిషన్ల కోసమే తప్పించి మహిళా సంక్షేమానికి ఉపయోగపడింది ఆవగింజంత అయినా లేదన్నారు. మహిళలను దగా చేసిన జగన్ రెడ్డి తెలుగు మహిళలను జగన్ రెడ్డి దగా చేశారని, తల్లీ, చెల్లిని గెంటేసిన వాడికి మహిళలను అక్క, చెల్లి అనే అర్హతెక్కడిదని తెలుగు మహిళలు వాపోయారు. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడన్నారు. ఈ సమావేశంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న గ్రాట్యుటీ చెల్లింపులకు శ్రీకారం చుట్టింది. అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం బడ్జెట్ లో 60 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు సుమతి, మల్లీశ్వరి, రేణుక దేవి, అనిత, కుమారి, చంద్రమ్మ,అమరావతి, తులసి, ద్రాక్షయని, గజలక్ష్మి, సుమతి, పద్మజా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో రైతులు ఫారం పాండ్‌లతో సేద్యం పెట్టుబడులు తగించుకోవచ్చు

**- డ్వామా పిడి సివి శ్రీనివాస్ ప్రసాద్**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పంగూరు పంచాయతీలో రైతులు పొలంలో తువ్వుతున్న ఫారం పాండ్ పనులను బుధవారం పథక సంచాలకుల వారు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు, కూలీలకు ఫారం పాండ్ లూ తువ్వుకొనడం వల్లన కలుగు ప్రయోజనా లను తెలియజేస్తూ వర్షపు నీరును ఒడిసి పట్టి ఫారం పాండ్ లలో నీటిని నిల్వ చేసుకొనడం వల్లన భూగర్భ జల్లాలు వృద్ధి చెంది బోరు భావులలో సంవృద్ధిగా నీరు ఉండడం వల్లన పంటలు అధిక దిగుబడి వచ్చి రైతులకు పంట పెట్టుబడి పోను కొంత మొత్తంలో ఆదాయం కలుగుతుంది, ఫారం పాండ్ లో నీరు భూమిపై నుండి 2 మీటర్ లు లోతు వరకు ఉండడం వల్లన భూమిలో తేమ శాతం పెరిగి రైతులు పంట పొలాలు నీటి యాద్దడికి గురికాకుండా కాపాడుతూ మిత్ర పురుగులు, వాన పాములు ఫారం పాండ్ లూ త్రువ్వకొన్న రైతులు పొలాల్లో అధికంగా వృద్ధి చెందినట్లు గమనించారు. అదే విదంగా ఫారం పాండ్ గట్టు చుట్టూ భూమి వృధా కాకుండా కొబ్బరి చెట్లు, ఇతర పండ్ల చెట్లు పెంచుకొనడం వల్లన రైతులు అధిక ఆర్థిక ప్రయోజనాలు పొందుటకు ఆస్కారం కలుగుతుంది. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి నరసింహా, రాఘవేంద్ర రావు, సురేష్ నాయుడు, అధనపు కార్యమాధికారులు డి.చంద్ర శేఖర్ రాజు, అవిలాల దేవరి, మండల ఇంజనీర్ రవి తేజ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ శాలి మనోహర్ జూనియర్ ఇంజనీర్ పంజాడ బాలాజీ రావ్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి....

# జిల్లా కేంద్రంలో దోపిడీ దొంగల హల్ చల్...

వారు ముందుగా తెచ్చుకున్న తుపాకుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసి ఇంటిలోని నగదు నగలు ఎక్కడ ఉన్నాయని దాడి చేయడంతో వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. జరుగుతున్న సంఘటన అరుపులతో మిద్ద పైనుండి విన్న చంద్రశేఖర్ తక్షణం టూటౌన్ సీఐ నెట్టికంటయ్యకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం అలాగే ప్రముఖ న్యాయవాది కన్నయ్య సైతం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో క్షణంలో టూ టౌన్ సిఐతో పాటు పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అలాగే విషయాన్ని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు రంగ ప్రవేశం చేసి ఇంటి లోపల నక్కిన దొంగలను చాకచక్యంగా అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా అందులో ఒక దొంగ భవనం పై నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో క్రిందకు దూకి తీవ్రగాయాలయ్యాయి. గజ దొంగలను అదుపులో తీసుకునే సమయంలో లోపల కాల్పులు కూడా జరిగినట్లు బయట భారీ శబ్దాలు వినిపించాయి. ఎట్టకేలకు 6 మందిలో నలుగురిని జిల్లా ఎస్పీ సంఘటన స్థలంలోని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు సంఘటనా స్థలం నుండి తప్పించుకునే ప్రయత్నంలో ఒక దొంగను పీలేరు సమీపంలో అరెస్టు చేయడం మరో దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. పట్టపగలే నగరంలో దొంగలు బీభత్సం సృష్టించడంతో ఆ నోట ఈ నోటపడి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది దీంతో జిల్లా కేంద్ర పరిసర ప్రాంత ప్రజలు ఎప్పుడు ఎక్కడ దొంగలు తమ ఇండ్ల పై పడతారో అన్న భయంతో గుప్పు గుప్పుమంటున్నారు.

**పుష్ప కిడ్స్ వరల్డ్ యాజమాని ఇంటిలో పడ్డది నిజమైన దొంగ లేనా....**

బుధవారం పట్లపగలు వేకువజామున 6 గంటల 30నిమిషాలకు గాంధీ రోడ్డులోని పుష్ప కిడ్స్ వరల్డ్ యాజమాని ఇంటిలో చొరబడిన 6 మంది నిజమైన గజ దొంగ లేనా లేక దుకాణ యాజమాని చంద్రశేఖర్ కు గిట్టని వారు ఎవరైనా వారి ఇంటిలో దోపిడీకి పాల్పడ్డారా అన్న కోణంలో కూడా పోలీసు అధికారులు విచారణ చేపడుతున్నారు. దొంగతనానికి పాల్పడేందుకు ప్రయత్నించిన దుండగులు మహేంద్ర లాంటి వాహనంపై ప్రెస్ స్టిక్కర్‌తో తమిళనాడు రిజిస్ట్రేషన్ ద్వారా గాంధీ రోడ్డుకు వచ్చి ముందుగా రెక్కి నిర్వహించి తదుపరి దొంగతనానికి పాల్పడ్డారని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. అయితే ఈ దొంగతనానికి పాల్పడ్డ వారిలో ఒక వ్యక్తి కర్నూలు జిల్లా నంద్యాల ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డిగా భావిస్తున్నారు. ఇతను జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ వి ఫర్నిచర్ పేరుతో ఓ దుకాణాన్ని నడుపుతూ చిత్తూరు తిరుపతిలో మంచి పేరు గాంచారని అయితే ఈ మధ్యకాలంలో అతని వ్యాపారం నష్టాల బాటలో పడడంతో ఎలాగైనా ఆ నష్టాన్ని పూరించాలని భావించి నగరంలో ప్రముఖంగా ఉన్న పుష్ప కిడ్స్ వరల్డ్ దుకాణ యాజమాని ఇంట్లో భారీ స్థాయిలో నగలు, నగదు ఉండడాన్ని తూచాప్రాయంగా తెలుసుకొని తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుండి కొంతమంది గజ దొంగలను గ్రూపు సభ్యులుగా ఏర్పాటు చేసుకొని తాను గూడ ఈ గజ దొంగల బీభత్సంలో స్వయంగా పాల్గొన్నాడు అని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అదుపులోకి తీసుకున్న వారిని పోలీసు స్టైల్లో విచారణ జరుగుతున్నట్లు కూడా తెలియ వచ్చింది. దీనిపై పూర్తి వివరాలను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు నేడు మీడియా ముందు తెలియజేయునట్లు తెలుస్తోంది. అలాగే ఆరు మందిలో ఐదు మంది దొరకగా మరో నిందితుడి కోసం మూడు రాష్ట్రాల సరిహద్దుల నుండి పోలీసులు ముమ్మర గాలిపు చర్యలు ముమ్మరం చేశారు. ఎలాగైనా ఆ నిందితుడిని సైతం పట్టుకుంటామని జిల్లా ఎస్పీ తెలుపుతున్నారు.








## ఘనంగా స్టూడెంట్ ఎల్ఈడి కాన్ఫరెన్స్ కార్యక్రమం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం పై బాటలో ఉన్న నారాయణ పాఠశాలలో స్టూడెంట్ ఎల్ఈడి కాన్ఫరెన్స్ కార్యక్రమంను బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాల డిజిఎం కొండలరావు, చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం పని కుమార్, ఆర్ ఐ ప్రసాద్, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ రేవతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కిడ్స్ విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభా పాటాలను వివిధ రకాల నృత్యాల రూపంలో తెలపడం జరిగింది. అనంతరం ఏజీఎం ఫణి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సృజనాత్మకతను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను చేరాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఏజీఎం బాలకృష్ణ ఏవో నరేష్ ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ కార్తిక ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా అధ్యక్షులు శ్యామ్‌కు బలిజ సంఘం సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పి జె సి కళ్యాణ మండపం వద్ద బుధవారం ఉదయం( బాస్) పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సుధాకర్, అధ్యక్షులు రూపేష్,



ఉపాధ్యక్షులు కిరణ్, జిల్లేడు అరుణ్, దైవప్రసాద్, గాజుల చంద్ర, చెంచు రెడ్డి, కోటి, హేమగిరి, పూల చైతన్య మోహన్, రఘునాథ్, ముని రాజా, సుబ్బ నాగయ్య, శ్రీధర్, డాక్టర్ జనార్దన్‌తో పాటు బలిజ సం ఘం సభ్యులు రమేష్, అమ్ములు, కిషోర్, లక్ష్మీపతి, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, పుష్పాల వెంకటేశ్వర్లు, భాస్కర్ న్న, చంద్రన్న, గజేంద్ర, శబరి, అందరూ కలిసి పలమనేరు ప్రింట్ మీడియా అధ్యక్షులుగా పి. శ్యామ్ కుమార్ కు శాలవా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.

## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో డీ.ఎం.పురం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం పాఠశాల వార్షికోత్సవం 10వతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన పాఠశాల కమిటీ ఛైర్మెన్ త్యాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన సరస్వతి పూజ ,సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.గ్రామ పెద్దలు సోమసుందరం పిళ్ళై,సుధాకర్,ఎస్.బీ. ఐ భీమయ్య లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివిన విషయాలు పరీక్షల్లో రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.వార్షిక క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు పీ.ఈ.టి తిరుమళరాజు దాతలను శైలేంద్ర,సోమసుందర్ పిళ్ళై సాయంతో బహుమతులు అందించారు. హెచ్.ఎం కేశవులు,రిటైర్డ్ ఉద్యోగి సుధాకర్,సాఫ్ట్వేర్ ఇంజనీర్ విజయ్‌లు తమ తల్లిదండ్రులపేరుపై ప్రతి ఏడాది మొదటి,ద్వితీయ స్థానాల్లో నిలిచిన పాఠశాల విద్యార్థులకు 5000,3333 రూపాయలు అందిస్తామని తెలిపారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి,హరిత,మాలతి,సుమతీ,సుబ్రమణ్యం రెడ్డి ,వెంకటరమణయ్య,ఢిల్లి బాబు,చిన్నయ్య చెట్టి, తిరుమలరాజు,రాములు,రంజిత్ కుమార్, సి.ఆర్పి కార్తీక్ మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దిగువ కనతల చెరువులో న్యాయ అవగాహనా సదస్సు

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి మండలంలోని దిగువ కనతల చెరువు గ్రామంలో



చిత్తూరు జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ, సివిల్ జడ్జి భారతి అధ్యక్షతన న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించామని యాదమరి తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి భారతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే ఏదైనా న్యాయ సహాయం అవసరం అయితే జిల్లా కోర్టులోగానీ, మండలంలోని లీగల్ సెల్ అథారిటీని సంప్రదించి ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు.అలాగే బాల్య వివాహాలు చేయకూడదని, అందుకు కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జిపి పార్థ సారధి, గ్రామ సర్పంచ్, న్యాయ వాదులు, మండలం రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది . ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించండి పట్టణాభివృద్ధికి సహకరించండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పురపాలక సంఘమునకు సంబంధించిన ఆస్తి పన్ను 2998 లు మంది రూ :1,36,31,378 నీటి చార్జీలు2521 మంది రూ:62,16,312లు ఖాళీ స్థలాల పన్ను 405 మందికి గాను రూ:48,33,679లు ఈ తేదీ నాటికి బకాయి ఉన్నారు.



ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఆస్తి పన్ను, ఖాళీ స్థలము పన్ను ల పై అపరాధ రుసుము రద్దు చేసే అవకాశం లేదు. కావున ఇది గమనించి ఆస్తి పన్ను నీటి చార్జీలు ఖాళీ స్థలము పన్నులు బకాయి ఉన్న ఇంటి యజమానులు వెంటనే సచివాలయము నందు కానీ పురపాలక సంఘ కార్యాలయంలోని కౌంటర్ నందు గాని చెల్లించవలసినదిగా కోరడమైనది. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా పురపాలక సంఘ కార్యాలయంలో కౌంటర్ పనిచేయబడును అని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు.

# లేని ఫ్లాట్లను తమకు అమ్మడంతో.. మోసపోయి వీధిన పడ్డాం

**-తిరుచానూరు పిఎస్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం**

**-జిల్లా ఎస్పీకి భూ బాధితుల వేడుకోలు**



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** లేని ఫ్లాట్ లను ఉన్నట్లు తమకు చూపి 35 అంకణాల స్థలానికి గాను 65 లక్షల రూపాయలు చొప్పున ఇద్దరి దగ్గర కోటి 30 లక్షల రూపాయలు తీసుకుని మోసం చేసి,తమ కుటుంబాలను నడి రోడ్డున పడేశారని భూ బాధితులు లక్ష్మీ దేవమ్మ,ఆమె భర్త చిన్న సుబ్బయ్య,అలాగే మహబూబ్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2021లో తిరుపతి రూరల్ మండలం, వేదాంతపురం గ్రామ లెక్క దాఖల సర్వే నెంబర్ 245 /3బిలో ఉన్నటువంటి 65 అంకణాల స్థలాన్ని ఇద్దరికీ 65 లక్షల చొప్పున తప్పుడు పత్రాలు సృష్టించి, లేని ఫ్లాట్ లను ఉన్నట్లు నమ్మించి కాలూరు క్రాస్ వద్ద నివాసం ఉండే విమలమ్మ,ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి తమ దగ్గర డబ్బు తీసుకోవడం జరిగింది అన్నారు. అనంతరం తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు.అయితే వారు తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వకముందే ఆ రెండు ఫ్లాట్లు నేషనల్ హైవే కి పోవడంతో..వచ్చిన పరిహారాన్ని సైతం వారు తీసుకుని,ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి, వారు తమ మధ్యవర్తులైన ప్రసాద్,రఘునాథ, బాలకృష్ణ,మూర్తి,సుబ్బు,మురళి, సుబ్రహ్మణ్యంలతో కలిసి తమకు ఆ స్థలాన్ని అమ్మి నట్టేట ముంచారని వాపోయారు.జరిగిన మోసంపై తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని కన్నీటి పర్యంతమయ్యారు. జిల్లా ఎస్పీ ఈ విషయంపై తక్షణం స్పందించి తమ రెండు కుటుంబాలకు తాము చెల్లించిన కోటి 30 లక్షల రూపాయలు ఇప్పించాలని, లేనిపక్షంలో ఇంటి స్థలం అయినా ఇప్పించి న్యాయం చేయాలని లక్ష్మీ దేవమ్మ, చిన్న సుబ్బయ్య,అదేవిధంగా మహబూబ్ బాషా చేతులెత్తి వేడుకున్నారు.

## రైస్ మిల్లు బారీ నుండి మా.. వత్రపాలిం గ్రామాన్ని కాపాడండి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ని వ త్ర పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న ప్రేమ్ సాయి రైస్మిల్లు భారీ నుండి మా గ్రామస్తులు ను కాపాడాలని బుదవారం ఏ.డి. పియస్ రాష్ట్ర నాయకుడు ఎర్ర బోతు సుబ్రమణ్యం సహకారంతో ఆర్డీఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ యొక్క రైస్ మిల్లు నుండి వచ్చే నల్ల బూడిద వత్ర పాలెం గ్రామాన్ని కమ్మేస్తుందని దీంతో ఇల్లు, ఒల్లు, గుల్ల అయిపోతుందని అన్నారు. ఈ బూడిద వల్ల అక్కడ నివాసు లు ఉన్న ప్రజలు అనేక రోగాల బారీన పడు మన్నారని అన్నారు. పలు మార్లు రైస్ మిల్లు యజమానులకు విన్నవించుకున్న ప్రయోజనం లేదన్నారు. మేము ఇక్కడ నుంచి బుచ్చి నాయుడు కండ్రిగ సమీపంలో ఏర్పాటు చేసుకుంటామని కాలయాపన చేస్తున్నారు. సమస్యకు పరిస్కారం దొరకడం లేదని దీంతో మేము రెవిన్యూ డివిజనల్ అధికారికి పిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## ఘనంగా ఫేర్వెల్ డే ఫంక్షన్



**పాకాల, మేజర్ న్యూస్:** మండలంలోని స్థానిక ప్రభుత్వ హైస్కూల్ నందు బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనం గా వీడ్కోలు దినోత్సవం పాకాల హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఇది హైస్కూల్ నందు వీడ్కోలు అయినా మరొక పై కళాశాలకు పునాదిని విద్యార్థులందరూ తమ విద్యను ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులతో మంచి భవిష్యత్తుకు బాటలుగా వేసుకోవాలని విద్యార్థులందరికీ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ చూపించి తమ స్థానం నుంచి పరీక్ష హాలు దగ్గర వరకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది అని ఆయన తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పాతగుంట మని ప్రభాకర్ పేరెంట్స్ అసోసియేషన్స్ నెంబర్ కలికిరి నారాయణస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఒత్తిడిని వదిలేసి ప్రణాళికా ప్రకారం చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని మండల విద్యాశాఖాధికారి హసన్ భాషా అన్నారు. బుధవారం మండలలోని నరహరిపేట ఉన్నత పాఠశాల, బొమ్మసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులుకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బొమ్మసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ టిఆర్ ఢిల్లీ భాయ్, ప్రధానోపాధ్యాయురాలు కాతుంబి, ఉపాధ్యాయులు వాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో వైయస్ఆర్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిజెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాలతో పుట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర మర్చిపోలేని విజయాలు సాధించిందన్నారు.పేదలసంక్షేమం కార్యకర్తల క్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపుట్టిందన్నారు. జగనన్న నాయకత్వంలో పార్టీ ఆవిర్భావం ఒక చారిత్రక ఘట్టంగా చెప్పవచ్చు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ త్వరలో మళ్లీ అధికారంలోకి వస్తుంది అని పేద ప్రజలకు బాసటగా నిలుస్తుందని కోట్ల మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి మనం నిరంతరం పోరాటం చేయాలనిపార్టీ ఆవిర్భావ దినోత్సవంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసియుగంధర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, బుల్లెట్ చంద్ర మౌళిరెడ్డి, రాశి చంద్రశేఖర్ రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కొత్త పాటి హరిప్రసాద్ రెడ్డి, మల్లం చంద్రమౌళి రెడ్డి ,అగరాల దేవా రెడ్డి, మాధవరెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, ఒంటి శివశంకర్ రెడ్డి, మురగయ్య, ఏ.రాజశేఖర్ రెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డి,సూరి,సిద్ధిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా వైయస్సార్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ ఆవిష్కరించడం జరిగింది. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులతో కలిసి నివాళి అర్పించి పార్టీ శ్రేణులతో కలిసి కేట్ కట్ చేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైకాపా లక్ష్యమని అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తెలిపారు. ప్రజల కష్టాల నుంచి వైయస్‌ఆర్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోందని, ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదని అధికారంలో ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు ధీటైన సమాధానమే ఇస్తున్నామని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని 3-4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమేనని పార్టీ శ్రేణులకు వెంకటే గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయుడు, మురళీకృష్ణ, ప్రహల్లాద, చెంగారెడ్డి, రఘునాథ్, హేమంత్ యాదవ్, షరీఫ్, ఎర్రబల్ల శ్రీనివాసులు, సేటు, శ్యాంసుందర్ రాజ్, ముజ్జు, హేమంత్, శశి, రాజారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముని్సపల్ పరిధిలో అర్హులైన అందరికీ ఇళ్లు మంజూరు

**కుప్పం, మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలో అర్హులైన అందరికి ఇళ్ళు మంజూరు చేస్తామని మున్సిపల్ కమిష నర్ వి.శ్రీనివాస రావు పేర్కొన్నారు. కుప్పం పురపాలక సంఘం పరిధిలో హౌసింగ్ 2024-2025 సంవత్సరా నికి సంబంధించిన డిపిఆర్ రెడీ చేసి పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.అర్హులైన అందరికి హౌస్ సైట్ పట్టాలను మంజూరు చేయుటకు తగిన ప్రణాళిక ఏర్పాటు చేసుకుని ప్రతి ప్రతిరోజూ.. ప్రతి సచివాల యంలో సచివాలయ సిబ్బందికి తగు



సూచనలు జారీ చేశామన్నారు. ఎవరైనా ఇంకా లబ్దిదారులు మిగిలి ఉంటే ఆందోళన చెందవలసిన అవసరం లేదని 2025-2026 సంవత్సరానికి సంబంధించిన హౌసింగ్ డిపీఆర్‌ను తిరిగి ప్రతిపాదనలు పంపిస్తామని కమిషనర్ తెలియజేశారు.

# క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకోవాలి



**పాలసముద్రం మేజర్‌న్యూస్:** విద్యార్థులు చిన్నతనము నుంచి క్రమశిక్షణతో మెలిగి బాగా చదువుకొని ఉన్నత స్థాయి చేరుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి భీమినేని చిట్టిబాబు సమావేశానికి నాయుడు పేర్కొన్నారు బుధవారం మండలంలోని బలిజి కండ్రిగ జెడ్పి ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ప్రభు త్వంతోపాటు ఈ పాఠశాల పూర్వ విద్యార్థులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు పదో తరగతి పబ్లిక్ అని విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు అనంతరం పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు లింగమూర్తి పాఠశాల చైర్మన్ రంజిత్ పంచాయతీ సర్పంచి భానుప్రియ తంగరాజు తెలుగుదేశం పార్లమెంటు కార్యదర్శి వాసు నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయు డు రఘు యాదవ్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీకే బాబు దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే సీ కే బాబు, సి కే లావణ్య దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా బుధవారం సి కే యన్ రిపోర్టర్ సురేష్ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ ప్రసాదాల ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# చెట్టుకు ఉరివేసుకొని గుర్తు తెలియని మహిళ మృతి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట పైన చాపల మార్కెట్ షెల్టర్ సమీపంలోని బుధవారం గుర్తు తెలియని మహిళ చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందిన స్థానికులు ఎస్సై రామాంజనేయులుకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందు కున్న ఎస్సై రామాంజనేయులు హతహుతున సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలికి 50 సంవత్సరాలు వయసు ఉంటుందన్నారు. పచ్చ రంగు చీర, ఎరుపు రంగు జాకెట్ ధరించి ఉన్నది . ఆచూకీ తెలిసిన వారు రామచంద్రపురం ఎస్సై ఫోన్ నెంబర్ కు 9440796731 కు తెలియజేయాలని కోరారు.

# ఉరివేసుకొని మహిళ మృతి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్** భార్యాభర్తల మధ్య, కుటుంబ గొడవల నేపథ్యంలోని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడి పోలీసుల కథనం మేరకు తిరుపతి కొర్లకుంట ,మారుతి నగర్ లో నివాసం ఉంటున్న లక్ష్మీ అమృత (27) భర్త వెంకట లోకేష్ డెలివరీ బాయ్, వీరికి ఇరువురు పిల్లలు .భర్త పిల్లలతో ఇంటిలో ఉండగానే బెడ్ రూమ్ లోకి వెళ్లి ఆత్మహత్య చేసుకొన్న లక్ష్మీ అమృత, మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఈస్ట్ ఎస్ఐ గిరిబాబు ఘటనా స్థలానికి చేరుకొన్న ఈస్ట్ డీఎస్పీ శ్రీలత పరిశీలించారు.

# కాణిపాకం ఆలయంలో నిజాయితీని చాటుకున్న అటెండర్

**- భక్తురాలుకు అందజేసిన బంగారు బ్రైస్లెట్ గాజు**

**- అటెండర్ వీరముణికి భక్తురాలు అభినందనలు**

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనార్థమై బంగారుపాళ్యం మండలం, నల్లంగాడు గ్రామానికి చెందిన సి.కీర్తన అనే మహిళా తన కుటుంబ సభ్యులతో కలసి బుధవారం ఉదయం దర్శనార్థమై విచ్చేసిన భక్తురాలు తన చేతిలోని బ్రాచ్లెట్ గాజు సుమారు 14 గ్రాము లు ఆలయంలో జారీ పడింది. దేవస్థానం లో పనిచేయు అటెండర్ వీరముణి గమనించి హెూంగార్డెన్ హెడ్ వినాయకంతో కలిసి ఆల య ఏఈఓ రవీంద్రబాబు ఆధ్వర్యంలో అంద జేసి పోగొట్టుకున్న భక్తురాలు కీర్తీన అనే భక్తు రాలుకు అందజేశారు. దీంతో భక్తురాలు అటెం డర్ వీరముణి అభినందనలు తెలియజేశారు.



# 17న జీతాల పెంచాలని చలో విజయవాడ

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డు ఈఎస్ఐ,పిఎఫ్ ప్రమాద బీమా,టెండర్ విషయంలో హైకోర్టు తీర్పులను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వీటి సాధన కోసం ఈనెల 17వ తేదీన విజయవాడలో మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక యశోద నగర్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరప త్రాలను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా, నేటికీ పాలకులు,జెండాలు మారుతున్నాయి.కానీ పంచా యతీ కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు అన్నారు.తమ ప్రాణాలను పణంగా పెట్టి సమాజంలో ఇతరులు చేయలేని విధులన్నీ వీరు నిర్వహిస్తున్నారు. ప్రజా ఆరోగ్యం,పర్యావరణను పరిరక్షిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు.అయినా కార్మికుల బాగోగుల గురించి ఏ పార్టీ కూడా ఇప్పటివరకు పట్టించుకోలేదని వాపోయారు.పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న జీవోలు దశాబ్దాల నుంచి అమలు కావడం లేదని మండిపడ్డారు. కార్మికులకు గత ఎనిమిది సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా జీతం పెంచలేదన్నారు. రాష్ట్ర మంతటా ఒకే జీతం చెల్లించడం లేదు.ఒక్కో పంచాయతీలో ఒక్కో మాదిరిగా



జీతం చెల్లిస్తున్నారని, 2500 రూపాయలు నుండి 12,000 రూపాయల వరకు ఇస్తున్నారని అన్నారు. వీరిలాగే పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు మాత్రం 24,500 నుంచి 30 వేల రూపాయల వరకు చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు పంచాయతీ కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయి అన్నారు.ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గ్రామపంచాయతీ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విజయవాడలో జరుగుతున్న ధర్నాకు పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, కిరణ్, భాస్కర్, సూరి, వెంగమ్మ సిఐటియు జిల్లా ఆఫీస్ కార్యదర్శి వివిఎస్.మన్యం పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్‌ను తక్షణమే చెల్లించాలి

**- జిల్లా వైసీపీ నాయకులు డిమాండ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్‌ను తక్షణమే చెల్లించాలని వైసిపి రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎం.సి.విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నగరం లోని స్థానిక విజయ డైరీ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు యువత పోరు కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను ను కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు పూర్తి అయినప్పటికీ ఎన్నికల మునుపు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారన్నారు, అత్యంత కీలకమైన విద్యారంగం కు సంబంధించి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ను చెల్లించలేదని, విద్యా సంవత్సరం పూర్తవుతున్నప్పటికీ రియంబర్స్మెంట్ అందకపోవడంతో విద్యార్థులు , వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో లాగానే ప్రజలను తాను నెరవేర్చలేని హామీలను ఇచ్చి మరో మారు మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ గౌడ, పూతలపట్టు వైసిపి ఇంచార్జ్ సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, గాయత్రి దేవి ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# కుట్టుమిషన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** 2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన మహిళా లబ్దిదారులకు బిసి కార్పోరేషన్ వారి ద్వారా కుట్టు మిషన్ శిక్షణ కొరకు దరఖాస్తుదారులు ఏపి-ఓబిఎంఎంఎస్ ద్వారా వారి పేరును ఆన్లైన్లో నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక కాబడిన లబ్దిదారులకు శిక్షణ అనంతరం 75శాతం పైగా హాజరు కలిగిన వారికి సర్టిఫికెట్‌తో పాటు ఉచితముగా కుట్టు మిషన్ అందజేయబడుతుందన్నారు. 18 నుండి 50 సంవత్సరముల మధ్య వయసు వుండి తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులన్నారు. శిక్షణకు నమోదు చేసుకొనేటపుడు 45 దినముల శిక్షణలో రోజుకు 8 గంటలు, 60 దినముల శిక్షణలో రోజుకు 6 గంటలు, 90 దినముల శిక్షణలో రోజుకు 4 గంటలు ఎంపిక చేసుకోవాలన్నారు.తగిన అర్హతలున్న వారు ఏపీఓబి ఎంఎంఎస్. ఏపీసిఎఫ్ ఎస్ వెబ్ సైట్ లో సంబంధిత సచివాలయ పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్ నందు పేర్లను నమోదు చేసుకోవలసినదిగా ఎంపీడీవో తెలిపారు.

# మరణంలోనూ వీడని భార్య భర్తల భందం

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** సంసార జీవితంలో భార్య భర్తల భంధం గురించి వింటుంటాం. వీరిది ఎంతో అన్యోన్యమైన భందమని చెప్పుకుంటుంటారు. అయితే ఏక్కడో ఓ చోట చివరి దశలో మరణం సంభవించినప్పుడు ఒకేరోజు చనిపోతుంటారు. అలాంటి సందర్భమే మంగళ బుధ వారాల్లో జరిగాయి. వివరాలు.... చిత్తూరు పట్టణం కొంగారెడ్డిపల్లికి చెందిన రిటైర్డ్ టీచర్‌లు జయచంద్రరెడ్డి, కళావతి దంపతులు చివరి దశవరకూ అన్యోన్యంగా వుండేవారు.ఈ క్రమంలో కళావతి మంగళవారం మృతి చెందారు.భార్య మరణ వార్తతో తీవ్ర మనోవేదనకు గురైన భర్త జయచంద్ర రెడ్డి బుధవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనతో కళావతి దహన సంస్కారాలకు విచ్చేసిన బంధువులు ఒక్కసారిగా దిక్కుతోచని పరిస్థితిలోకి వెళ్ళారు.విధి మన చేతిలో లేదని మనసులను సమాధానపరచుకొని చివరికి ఒకేసారి ఇద్దరి ధహన క్రియలు భుదవారం జరిపారు.కాగా జయచంద్రరెడ్డి గతంలో బంగారుపాల్యం సమితి గా వున్నప్పుడు 18 ఏళ్ల పాటు ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా వ్యవహరించారు. కళావతి దంపతుల కుమారుడు సోమశేఖర్ రెడ్డి,కోడలు యోగీశ్వరిలు కూడా ఇద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఇలా ముందురోజు భార్య,మరుసటిరోజు భర్త మరణం చెందడంతో మరణంలోనూ వీడని బంధం అని అక్కడివారు భాధ పడ్డారు.



# విద్యార్థులకు పరీక్ష సమాగ్రి వితరణ



**చౌడేపల్లిరూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పలువురు విద్యార్థులకు దాత పరీక్ష సామాగ్రిని అందించారు స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలు గోసల కురపల్లి చారాల పాఠశాలలలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని దాత సుజన్ రాజు ఆధ్వర్యంలో ఆయన మిత్రబృందం అందించారు 10 పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పరీక్ష సామాగ్రిని అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సుజన్ రాజు ప్రోత్సాహక నగదు అందిస్తున్నట్టు వారు వివరించారు ఈ కార్యక్రమంలో దాత మిత్రబృందం జ్ఞాన జ్యోతి ట్యుటోరియల్స్ నిర్వాహకులు ప్రభాకర్ రోహిత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయం రైతులకు అవగాహన

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని వానగుట్టపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ అధికారులు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనె గింజల ఉత్పత్తి పై రైతులు అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా వేరుశనగ పంటకు సంబంధించి రైతులు మెలుకువలు పాటించాలని సూచించారు. వేరుశనగ పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య జాగ్రత్తలను వివరిస్తూ, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# తెప్పపై మలయప్పస్వామి అభయం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగో రోజు బుధవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళ వాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల చిన జీయర్ స్వామి, ఏపీ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ ఆర్కే మీనా, డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ఏప్రిల్‌లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి

### కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ప్రభుత్వం జీఓఆర్టీ నెంబర్9 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-1 (పీఎంఏవై-1) పథకం క్రింద ఇప్పటికే మంజూరు చేయబడిన ఇళ్లకు 1.80 లక్షల రూపాయలకు అదనంగా పెండింగ్ నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50,000, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75,000 లబ్ధిదారులకు అదనంగా ఇంటి నిర్మాణం కోసం అందించనున్నదని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం 10.12.2024 నాటికి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు మాత్రమే వర్తిస్తుంది. ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికే ఈ అదనపు ఆర్థిక లబ్ధి వర్తిస్తుంది. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేస్తారు. "లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటీస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలి" అని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అయ్యో.. దోమలు బాబోయ్... దోమలు..

(మొదటిపేజీ తరువాయి)

వాసులపై దాడి చేస్తూ వారి రక్తాన్ని జుర్రేస్తున్నాయి. దోమల నివారణకు చర్యలు చేపడుతామని అధికారులు చెబుతున్నారే తప్ప ఆ దిశగా చర్యలు తీసుకున్న పాపాన పోవడం లేదని నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నెలల తరబడి కాలువల్లో, చిన్న చిన్న డ్రైనేజ్ కాలువల్లో పూడిక తీతలు, చెత్తా చెదారం తొలగించకపోవడంతోనే దోమల మురుగు కాలువలు తయారై నగర ప్రజలపై దండయాత్రకు దిగుతున్నాయి. ప్రజలు నిద్రలేమి జాగారాలతో అల్లాడిపోతున్నారు. దానికి తోడు ఎండాకాలం ప్రారంభమైనది, ఒకపక్క ఎండ తాకిడికి చెమటలు పట్టిచస్తుంటే... మరోపక్క దోమల కాటుకు తిరుపతి వాసులు అల్లాడిపోతున్నారు ఇప్పటికైనా దోనుల నివారణపై దృష్టి పెట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు. దోమలపై యుద్ధం చేసి నిర్మూలన దిశగా చేయడంలో తిరుపతి కార్పొరేషన్ విఫలమైందని చెప్పవచ్చు మసక పడుతుందంటే నగర ప్రజల పై దోమల దండయాత్రలు మొదలవుతాయి. దోమల నిర్మూలనపై తిరుపతి కార్పొరేషన్ ఫైళ్లలో లక్షల రూపాయల ఖర్చు చేశామని ఎంచక్కా బిల్లులు అయిపోతున్నాయి. ఫాగింగ్ స్ప్రేయింగ్, అయిల్ బాల్స్ వేయడం అరకొరలుగా మాత్రమే జరుగుతున్నా నెల తరబడిగా పూడికలకు నోచుకోని మురుగుకాలు పలు సిజ్జు పేరుకుపోవడంతో అవి దోమల ఉత్పత్తికి హేచరీలు గా మారుతున్నాయి. సిటీ నియోజకవర్గ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో అయితే ఆయా గృహస్తులు సాయంత్రం 6 గంటంకే కిటికీలు ,తలుపులు పూర్తిగా మూసుకుని కాపురాలు చేయాల్సి వస్తుంది. ప్రకాశం రోడ్డు ,ఎంఆర్ పల్లి ,ఎయిర్ బైపాస్ రోడ్, గాంధీ రోడ్డు ,బైరాగి పట్టెడ , తిలక్ రోడ్ కొర్లకుంట ,అలిపిరి రోడ్డు, లీలా మహల్ సెంటర్, తదితర ప్రాంతాలలో కోట్లకొలది దోమలు స్వైర విహారం చేస్తున్నా పారిశుధ్యం నా నాటికీ దిగజారిపోతుంది. ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్లలో పిచ్చి మొక్కలు, పచ్చిగడ్డి బాగా పెరగడం, మురుగు నీరు ఉండడంతో ఈ ప్రాంతాలలో బోదల సంఖ్య అపరిమితంగా పెరిగి పోతుంది. దీంతో ప్రజలు నిత్యం గుడ్ నైట్ జట్టు కాయిల్స్ ,బ్యాట్లు కోనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల రక్తాన్ని లీటర్ల కొద్ది ప్రతిరోజు దోమలు తాగేస్తున్నాయ్ దోమలు కుట్టినప్పుడు నొప్పితో పాటు విపరీతమైన దురద వస్తుంది. ఆ నొప్పితో గొక్కో లేక పీక్కోలేక ప్రజలు నానాయాతనలు పడతున్నారు. దీనిపై చర్యలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి ఖాళీ ప్లాట్‌లో, నీటి గుంతలలో చేయాల్చిన పనులు నగరంలో కనిపించడం లేదు. అన్నీ ఫైళ్లమీదనే జరుగుతున్నాయి. చకచకా బిల్లులు అవుతున్నాయి. కానీ దోమల నిర్మూలన తిరుపతి నగరంలో కలగానే మారుకొంది. ఒక్క మాటలో చెప్పాలంటే తిరుపతి నగరం నేడు దోసుల కురుక్షేత్రంగా మారి విరాజిల్లుతుంది. ఒకప్పుడు, సాహిత్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభనాలకు పేరుగాంచిన తిరుపతి ప్రస్తుతం దోమలకు ప్రసిద్ధిగాంచింది ,దేశ విదేశాల్లో సైతం పేరు పొందిన తిరుపతికి రావాలంటే ఒక రాత్రి తిరుపతి నగరంలో బస చేయాలంటేనే ఇతర ప్రాంతాల ప్రజలు భయపడుతున్నారు . కార్పొరేషన్ కు సంబందించి పారిశుధ్య విభాగం చాలా గొప్పది. పెద్దది కూడా పెద్ద యంత్రాంగం, ఇటు పర్మినెంట్ కార్మికులు అయితేనేమి సంబంధించి శానిటేషన్ కార్యదర్శులు లెక్కకు మించిన మేస్త్రీల వ్యవస్థ శానిటరీ ఇన్స్పెదర్లు, ఇంత పెద్ద యంత్రాంగం ఉంది. అయినా దోమలు నిర్మూలించే మంత్రాంగం మాత్రం లేక చతికిల పడుతోంది. పారి శుధ్య విభాగానికి, దోమల నిర్మూలన పై సరైన చిత్తశుద్ధి, అంకిత భావం లేకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం వహించడం తదితర కారణాలతో తిరుపతి నగరం దోమలకు అడ్డాగా మారింది. దోమలు మీసం తిప్పి పారిశుధ్య విభాగానికి నన్ను నిర్మూలించడం మీకు సాధ్యమేనా? అది జరిగేపడేనా? అని సవాల్ విసురుతున్నా..ఆసవాల్ని స్వీకరించే స్థాయిలో పారిశుధ్య విభాగం విఫల మౌతుందనే చెప్పాలి, అంటే దీని పరిస్థితి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకో వచ్చు. ఇదిలా ఉండగా కొబ్బరి బోండాలు, వాడి పారేసిన బైర్లు తదితరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండి తద్వారా పుట్టుకొచ్చే పగటి దోమల నిర్మూలనలో కూడా పారిశుధ్య విభాగం శ్రద్ధ పెట్టడం లేదు,ఎలా చూసినా దోమల నిర్మూలన తిరుపతి నగరంలో కలగానే కనిపిస్తుంది.




ప్రజా ప్రతినిధుల అదేశాలు గాలిలో కలుస్తున్నాయి. దండయాత్రలు ఒకట్రెండు రోజులకే పరిమితమై తర్వాత హడావుడి సమసిపోతుంది. దోమలు మాత్రం నగర ప్రజలరక్తాన్ని ఎంచక్కా జుర్రయాస్తూ రక్తకోలా తాగుతూ హ్యాపీగా జీవితాలను కొద్దిరోజుల పాటు గడిపిస్తున్నా ప్రజలకు మాత్రం ఆన్ హ్యాపీని మిగుల్చుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా.. వచ్చే విమర్శలను లైట్‌గా తీసుకుంటారా వారి విజ్ఞతకే వదిలేద్దామని నగర ప్రజలు వాపోతున్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# నగిరిలో యువత పోరు



**నగరి, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టర్ కార్యాలయం ముందు రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల వెంటనే చెల్లించాలని నినాదంతో మాజీ మంత్రి రోజా చొరవతో సోదరులు వై.కుమారస్వామి రెడ్డితో 'యువత పోరు' కార్యక్ర మంలో నగరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ 5 మండలాల, రెండు మున్సిపాలిటీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న లక్ష్మీనరసింహ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు దిలీప్ కుమార్, వెంకటేశ్వర్లు, ధనంజయ రెడ్డి, పురుషోత్తం మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తేవాలన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ మహేశ్వర రాజు, ఉపాధ్యాయులు,పదో తరగతి విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓంకారం, జ్వాల ప్రజ్వలను చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సబికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిషోర్, నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణకు మహిళలు దరఖాస్తు చేసుకోండి

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవ పురస్కరించుకొని మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ కాపు, బలిజ కమ్మ ఆర్యవైశ్య, క్షత్రియ బ్రాహ్మణ, చెందినవారు. 2024 25 సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ మహిళలకు వారికి ఉచిత శిక్షణ మరియు కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు గల మహిళలు, తెల్ల రేషన్ కార్డు ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డు ఒక కుటుంబం యొక్క ఒక్కరికి అవకాశం శిక్షణ కొరకు 45 రోజులు పాటు రోజుకి 8 గంటలు, 60 రోజులకు 6 గంటలకు, 90 రోజులకు నాలుగు గంటల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు ఆన్లైన్లో కానీ, సచివాలయాల్లో లో కూడా ఆన్లైన్ చేసుకోవచ్చు, పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# వారపు సంతలో ప్రశాంతంగా ముగిసిన అభిషేక పండుగ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాల గుంట వద్ద వెలిసిన బెతేర్ షారోన్ చర్చిలో పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో రాజా కుమార్ స్వామి రాజా వారపు సంత ఆవరణలో 21వ అభిషేక పండుగను. గత మూడు రోజులుగా అభిషేక పండుగలు వైభవంగా జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా పొద్దుటూరు చెందిన కళ్యాణ్ బాబు, మాట్లాడుతూ దేవుని యొక్క వాక్యాలను వివరించి, దేవుని యొక్క కీర్తిని వివరించి దేవుని మహిమలు వివరించారు, రోగులకు స్వస్థత కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అభిషేక పండుగలకు పాల్గొన్న వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు నిధి, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ రవికుమార్, సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, చెన్నైకి చెందిన థామస్ చాకో, బాబు, మోసెస్ బాలన్, అభిషేక పండుగ విచ్చేసిన విశ్వాసులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారపు సంత చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. అభిషేక పండుగకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాస్టర్ ఆశీర్వాదం వారపు సంతకు అనుమతి ఇచ్చిన పంచాయతీ సిబ్బందికి, పోలీస్ శాఖ అధికారులకు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ కళాకారుడు కుమ్మరి ఎల్లప్పకు ఘన సన్మానం

**పలమనేరు, మేజర్ న్యూస్:** గంటవూర్ గ్రామానికి చెందిన కుమ్మరి కళాకారుడు కె ఎల్లప్పను హైదరాబాదులోని రవీంద్ర భారతి కళాక్షేత్రం నందు మొల్ల మాంబ జయంతి సందర్భంగా రాష్ట్ర శాలివాహన ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజాపతి ఇటికల వీరయ్య చేతుల మీదుగా చేతి వృత్తి కళాకారుడుగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఘనంగా సత్కరించి మెమొంటో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఇతను బంకమట్టితో చేతి ద్వారా వివిధ కళారూప ఖండాలను గృహ అవసరాలకు వాడు మట్టి పాత్రలు తయారు చేయడం కాకా సుమారు 250 మంది కుమ్మరి యువతకు శిక్షణ ఇచ్చారు. ఇతని ప్రతిభను పురస్కరించుకొను రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ అవార్డు పొందినారు. కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ డే ఉత్సవాలకు న్యూఢిల్లీ కీ ఆహ్వానించింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీచే సన్మానం చేసినారు.



# పార్లమెంట్‌లో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఢిల్లీలో పార్లమెంటరీ వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ 15వ ఆవిర్భావ వేడులకను ఘనంగా నిర్వహించారు, దివంగత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం గురుమూర్తి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సుపరిపాలన సాగిందన్నారు. తద్వారా ప్రజల గుండెల్లో వైఎస్సార్‌సీపీ నిలిచిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన పార్టీ నేడు 15 వ వసంతంలో అడుగు పెడుతున్న ఈ రోజు మనమంతా గర్వించాల్సిన రోజు అని అన్నారు. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడి వైఎస్సార్‌సీపీ బలోపేతనికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వైవి సుబ్బారెడ్డి, మిధున్ రెడ్డి, మేడా రఘునాథ రెడ్డి, అయోధ్య రామి రెడ్డి, గొల్ల బాబూరావు, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి అవిర్భావ దినోత్సవం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్య మంత్రి వైయస్ఆర్.కాంగ్రెస్ పార్టీ వ్యవస్థా పకుడు అందరి వాడు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపు మేరకు వైయస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వలపాలెం కృపాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బుదవారం వైయస్ ఆర్ కాంగ్రెస్ 15 వ అవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల పార్టీ నాయుకులు, జెట్టివేణు, అలవల సురీష్, రామక్రిష్ణా రెడ్డి, శ్రీదర్, వేము రెడ్డి,మన్నేముత్తే రి సర్పంచ్ చిన్న రాజా, మోహన్ రెడ్డి, మా దరపాకం సురేష్, సుదాకర్, హుస్సేన్‌లు పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో ఉన్న వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటూ పార్టీ బలో పేతం చేసిందుకు క్రుషి చేస్తాను అన్నారు.



# ఆరు నెలలకే కూటమి ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ అనే బూటకపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఆరు నెలలు గడవక మునుపే ప్రజలలో ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలలో పూర్తి వ్యతిరేకతతో అభాసు పాలవుతుందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల్ కాంప్లెక్స్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరం చేసుకున్నా అనంతరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కృపాలక్ష్మి మాట్లాడుతూ పింఛన్లు ఇచ్చే హామీని తప్ప మిగతా 5 ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని 20 లక్షలు ఉద్యోగాలు యువతకు ఇస్తామని ఇప్పటివరకు ఈ ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా అతిగతి లేదన్నారు. గత సంవత్సరం వరి ధాన్యం పుట్టి 24 వేల రూపాయలు అమ్మితే ప్రస్తుతం 17 వేలకు కూడా కొనే పరిస్థితిలో లేదని రైతు భరోసా లేకపోవడం ధాన్యము రేటు తగ్గిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. అమ్మ ఒడి పేరు మార్చి తల్లికి వందనం అనే పేరుతో ఎంతమంది బిడ్డలు చదువుకుంటే అందరికీ సంవత్సరానికి 15 వేల రూపాయలు చొప్పున ఇస్తామన్నారు. అది కూడా ఇప్పటివరకు దాని ఊసే లేదు. ఇక మహిళల విషయానికి వస్తే 18 ఏళ్ల నిండిన 60 ఏళ్లలోపు ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఇస్తామన్నారు. మహిళలకు బస్సు ఫ్రీ అన్నారు ఇప్పటివరకు దాని ఊసే లేదు. ఇక మత్స్యకార భరోసా విషయానికి వస్తే గతంలో ఇచ్చే 10వేలకు బదులు రెట్టింపు చేసి 20, వేలుఇస్తామని బూటకపు మాటలు చెప్పి ఇప్పటికీ రెండుసార్లు వాయిదా వేశారు. ప్రభుత్వానికి వచ్చిన ఆరు నెలలకే లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి అబ్బాసు పాలయ్యారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా అందరి ప్రజలకు సమానంగా న్యాయం చేయాలని ఉద్దేశం లేకుండా వైయస్సార్ పార్టీ వాళ్లకి ఏ ఒక్క పథకం కూడా ఇవ్వకూడదని ఒక ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం అనేది దురదృష్టకరమన్నారు. ప్రతి ఒక్కరూ పన్ను కడుతున్నారు వైయస్సార్ పార్టీ వాళ్లు పన్నులు కట్టడం లేదా అని ప్రశ్నించారు. 40 సంవత్సరాల అనుభవం 14 సంవత్సరాల ముఖ్యమంత్రి అనుభవం ఏమైందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి పార్టీ విజయ డంకా మోగిస్తుందన్నారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమం అత్యుత్సాహంతో నాయకులు కార్యకర్తలు కలిసి ఆర్భాటంగా చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో విద్యార్థులు ఉన్నత లక్ష్యం సాధించవచ్చు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** నాణ్యమైన విద్యతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అకడమిక్ అడ్వైజర్లు డాక్టర్ పంకజా, డాక్టర్ శంకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల డైరెక్టర్ ఆదేశాల మేరకు అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. ఆడిట్‌లో భాగంగా అడ్వైజర్లు కళాశాలలోని అన్ని విభాగాల రికార్డులను, ఐక్యూఏసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్, వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఎక్టీవిటీస్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న మౌలిక వసతులు ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని గుర్తు చేశారు. అలాగే విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, ఉద్యోగ అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవం



**కుప్పం, మేజర్ న్యూస్:** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుప్పం గవర్నమెంట్ హాస్పిటల్‌లో అపోలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ అద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుప్పం కడ పి. డి. వికాస్ మర్మత్, డా.బి. ఆర్. సురేష్ బాబు , టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ, కుప్పం మెడికల్ సూపరిండెంట్ విజయ్ కుమారి , డా. ప్రభాకర్ , లైన్స్ క్లబ్ అడ్వైజర్ డా.ఎ.మహేష్, అపోలో డయాలసిస్ సెంటర్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, కుప్పం నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వికాస్ మరమ్మత్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం. శరీరంలో కిడ్నీ వ్యవస్థ చాల ముఖ్యమైనదని కావున దానిని కాపాడుకోవాలని, మధుమేహం %ఙ% అధిక రక్తపోటు కిడ్నీ సమస్యలకు ముఖ్య కారణమని కావున అది రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డా. సురేష్ బాబు మాట్లాడుతూ నేడు యువతలో చైతన్యం లోపించిందని, మత్తుకు బానిస అవుతున్నారని దీని ద్వారా అనేక విధాలుగా మూత్రపిండాలకు హాని కలుగుతుందని, ప్రజలు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి శ్రద్ధ చూపాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కుప్పం నర్సింగ్ కళాశాల విద్యార్థినులు చేసిన నాటకం మరియు సుబ్రహ్మణ్యం, చేసిన మేజిక్ షో అందరిని ఆకట్టుకుంది.

# డాడ్జి బాల్ విజేతలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న వార్షిక క్రీడోత్సవాలులో భాగంగా నిర్వహించిన డాడ్జి బాల్ విజేతలు దాము, కొండలరావు, భాస్కర్ రావు, పి వి సి కుమార్, శ్రీనివాసన్, రఘు, రాజు నాయక్, రూప్ కుమార్, ప్రసాద్, నారాయణ, విజయ్ సారథి, రెడ్డి ప్రసాద్. ఈ సందర్భంగా విజేతలను పలువురు అభినందించారు.





## భోజన ప్రియులకు తిరుపతిలో సుందరం టిఫిన్ హౌస్ ప్రారంభం...

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** రుచికరమైన సాంప్రదాయకమైన రుచికరమైన వంటలకు ప్రామాణికంగా నిలచిన సుందరం టిఫిన్స్ ఇప్పుడు ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి లో ప్రారంభించబడినది. దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు చెందిన రుచికరమైన ఆహారపు వంటలను అందించాలన్నదే సుందరం టిఫిన్ హౌస్ యొక్క లక్ష్యం. ఈ నేపథ్యంలో బుధవారం రామానుజ సర్కిల్ లో తిరుచానూరు రోడ్డులోని హెచ్.పీ పెట్రోల్ బంకు పక్కన ఆర్చిడియా గ్రూప్ ఆఫ్ హొటల్స్ లో లాంఛనంగా ప్రారంభించారు. మొదట హార్కిడ్ హొటల్స్ గ్రూప్ ఆఫ్ మేనేజింగ్పియస్. జయచంద్ర రాజు, పి. అనిత రాజు దంపతుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి సుందరం టిఫిన్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ 2004వ సంవత్సరంలో బెంగళూరు బనశంకరి లో క్యాటరింగ్ రంగంలో మొట్టమొదట అడుగుపెట్టి భోజన ప్రియులకు ఇంటిల్లిపాది రుచికరమైన నాణ్యమైన అల్పాహార వంటకాలను అందించి దక్షిణాది రాష్ట్రాల భోజన ప్రియుల మన్ననలను అందుకుంది. తమ అరుచర్లను దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు కేరళ ప్రాంతాల ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో సుందరం టిఫిన్ హౌస్ ను తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కర్ణాటక తమిళనాడు కేరళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యొక్క పాక సాంప్రదాయాలకు అనుగుణంగా న్యాచురల్‌గా హోమ్లీ ఫుడ్ ను ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. తరతరాల జ్ఞానం సహజసిద్ధమైన పదార్థాలు, రుచికరమైన వంటకాలు ప్రేమతో తయారు చేయబడ్డాయన్నారు.

**తిరుపతిలో 3 స్టార్ హొటల్స్ లలో ప్రారంభం:** తిరుపతి నగరంలో ఆర్చిడియా గ్రూప్ ఆఫ్ హొటల్స్ మూడు 3 స్టార్ హొటల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. దేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు అందుబాటులో సరసమైన ధరలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా విశాలమైన గదులతో ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు తిరుపతిలోని తమ గ్రూపుకు చెందిన మూడు స్టార్ హొటలలో సుందరం టిఫిన్స్ అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆర్గానిక్, ట్రెడిషనల్, హెల్తీ ఫుడ్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. పాండిచ్చేరి, బెంగుళూరులలో సుందరం టిఫిన్ శాఖలు ఎక్కువగా విస్తరించి ఉన్నాయని, ఎక్కువమంది ప్రజలు హోమ్లీ ఫుడ్ ను అనుభవించగలరని గౌరవంగా తెలిపారు. ఇంటిలో అమ్మమ్మ, నాన్నమ్మ, నాని ప్రేమతో తయారు చేసిన హోమ్లీ ట్రెడిషనల్ వంటకాలు సుందరం టిఫిన్స్ హౌస్ లో అందుబాటులో ఉన్నాయన్నారు.

**ఈనెల 15 వరకు 50% డిస్కౌంట్:** సుందరం టిఫిన్ హౌస్‌లో వంటకాలు భోజనం ప్రియులకు ప్రజలకు 50% రాయితీతో ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున న్యాచురల్ హోమ్లి వంటకాలను ఆస్వాదించాలనుకునే వారందరికీ ఒకసారి సుందరం టిఫిన్ హౌస్ సందర్శించి ఇక్కడ అందించే ప్రేమానురాగాలతో సంతోషాలతో తమ వంటకాలను రుచి చూడాలని వారు కోరారు. కావున తిరుపతి నగర ప్రజలతో పాటు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కిడ్ గ్రూప్ ఆఫ్ హొటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంబేడులో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** 2029లో అధికారం చేపట్టడమే ఏకైక లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టించి పని చేయాలని పెళ్లకూరు మండల జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, వైస్ ఎంపీపీ బెల్లపు వెంకట రాఘవ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 15వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని



మాట్లాడారు. తొలుత చెంబేడు గ్రామం లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే పార్టీ నాయకులతో కలిసి వైసీపీ నాయకులు పార్టీ జెండాను ఎగురవేశారు. స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్.సి.సె.ల్ అధ్యక్షులు చుట్టు గురవయ్య, నాయకులు బాలాజీ రెడ్డి,మునిరాజ, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో మాజీ రాజ్యసభ సభ్యులు

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయక స్వామి వారిని బుధవారం ఉదయం మాజీ కంభం పాటి రామ్మోహన్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి, ఆలయట్రస్టు బోర్డు మాజీ ఛైర్మెన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.









# వైయస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ కార్యాలయంలో 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. వైయస్సార్ పార్టీ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజు వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే నిరుపేద యొక్క పండగ దినం ఈ రాష్ట్రంలో కాదు దేశంలో కాదు ఏ వ్యక్తి అమలు పరిచయం విధంగా నవరత్నాలు అనే పథకాన్ని ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం. అటువంటి జగన్మోహన్ రెడ్డి పార్టీని ప్రారంభించి 15 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాని ఆవిష్కకరణ సంబరాలు చేసుకుంటున్నం. మన ప్రాంతంలో కూడా చూస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం వైయస్సార్సీపీ పార్టీ ప్రభుత్వంలో ఏ పార్టీ అని చూడకుండా ఏ కులమని చూడకుండా ఏ మతం చూడకుండా ప్రతి ఒక్కరికి కూడా పథకాలను అందే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. అయితే ప్రస్తుతం ప్రతి చిన్న విషయానికి కూడా వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ వారికి ఏ పని చేయకూడదని సాక్షాత్తు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడడం చాలా దౌర్భాగ్యమైన విషయం మన రాజ్యాంగం ద్వారా ఎన్నికైనప్పుడు ఒక ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా పనిచేయాలని. రాష్ట్రంలో అత్యంత మెజార్టీ ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రతి నిరుపేద కుటుంబానికి కూడా పథకాలు అమలు చేయాలని తెలియజేశారు. వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ నిరుపేదలందరికీ అందరికీ కూడా సంక్షేమ పథకాలు అందే విధంగా మనమందరం ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎక్కడ వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ జెండా అంటేనే దానికి ఒక్క ధైర్యం ఉందని అది మన వైయస్ రాజశేఖర్ రెడ్డి ద్వారా వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు వయ్యాల సుధాకర్ రెడ్డి, కంట ఉదయ్ కుమార్, బాల్ శెట్టి చంద్ర శేఖర్, శ్రీవారి సురేష్, సాధన మున్నా రాయల్ బుల్లెట్ జయ శ్యామ్, డాక్టర్ శంకర్,కొత్త పార్టీ శ్రీనివాస్ రెడ్డి,,కొల్లూరు హరినాథ్ నాయుడు, ఫటాన్ ఫరీద్, ఫాజల్, చింతామణి ఏనాదయ్య, పసల సుమతమ్మ, షర్మిల ఠాగూర్, పసల సురేష్, రఘు, రంగయ్య, ఆరిఫ్,రవి, గుణ, శంకరయ్య, బాబు, చెంచయ్య నాయుడు, వరప్రసాద్ నాయుడు, సుందర రామ్ రెడ్డి, వెంకటేష్, సుధాకర్, అంకయ్య,భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** బంగారుపాలెం మండలం కరిడివారిపల్లె గ్రామంలో ఘనంగా 15 వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి భారీ పూలమాలను వేసి నివాళులర్పించి, జెండా ఎగరవేసి మరియు భారీ కేక్ ను కట్ చేసిన పంచిపెట్టిన మాజీ ఎమ్మెల్యే మరియు పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్. ఎక్స్ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ సభ్యురాలు లలిత కుమారి, రాష్ట్ర పాల ఏకరి సంఘం అధ్యక్షులు ఎం.బి.కుమార్ రాజా, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, పంచాయతీ పంచాయతీ కన్వీనర్ రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ హరిప్రసాద్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాజా, ప్రసాద్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి,థామస్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అమర్నాథ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు మాజీ ఈడిగ డైరెక్టర్ ఎల్లప్ప గౌడ్,జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవిందస్వామి,సర్పంచ్ శ్రీనివాసులు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షి రెడ్డి, యూత్ అధ్యక్షులు గజేంద్ర, సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు, మంజునాథ్, గోవిందన్. గుంతురు యూత్ జ్యోతి, రఘుపతి రాజు, రఘు, కుమారస్వామి, షాకీర్,కిరణ్ ,బాలాజీ, ఖాధర్, భాస్కర్, ముబారక్ జగదీష్, దినేష్, గాంధీ, కుట్టి, తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రపురంలో...

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు బుధవారం వైభంగా జరిగాయి. ప్రతి పంచాయతీలో వైసీపీ శ్రేణులు పార్టీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జగనన్న నాయకత్వంలో పటిష్టంగా పనిచేయడానికి సిద్ధంగా వున్నామని కూటమి పార్టీలకు తెలిసేలా చేశారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుగా రామచంద్రాపురం మండలం పీవీపురం గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో కలసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తులతో కలసి స్వీట్లు పంచారు. జగనన్న నాయకత్వంలో పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, ప్రజలకు చేస్తున్న నష్టాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని విన్నవించారు. ఆ తరువాత చంద్రగిరి పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి స్థానికులు సాదర స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులతో కలసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ కనుక ఎన్ని రకాలుగా భయపెట్టాలని, ఎంత మంది ప్రయత్నించినా సరే ఆ పార్టీలో వున్న క్యాడర్ ను భయపెట్టలేరన్నారు. రాజకీయాల్లో ప్రతి ఒక్కరు అధికారం కోసం పార్టీలు పెడతారని, జగనన్న మాత్రం ప్రజలకు మంచి చేయాలని, తనను నమ్ముకున్న కార్యకర్తలకు నేనున్నాను అన్న భరోసా కల్పించడం కోసం ఢిల్లీ పెద్దలు అందరూ ఏకమైనా, రాష్ట్రంలో అధికార పార్టీ వేదింపులకు గురి చేస్తున్నా ఏ మాత్రం లెక్క చేయకుండా 14సంవత్సరాల క్రితం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని పుట్టించారన్నారు. ఆ పార్టీ పుట్టినప్పటి నుంచి పోరాటాలతో పైకి లేచిందని, దేశ రాజకీయాల్లో కనివినీ ఎరుగని రీతిలో విజయాలను సొంతం చేసుకుని దేశం మొత్తం తనవైపు చూసేలా చేసిన ఏకైక పార్టీ కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలకు ఎవరో ఒక గాడ్ ఫాదర్ వుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలే పట్టుకొమ్మలుగా నిలబడ్డారని, పేదల కోసం పార్టీ మరొక్కసారి అధికారం చేపడుతుందని, సువర్ణపాలనను ప్రజల చెంతకు చేరుస్తుం దన్నారు.

అప్పటి వరకు రాజీలేని పోరాటం చేస్తూనే వుంటామని, అం దుకు జగనన్నను ఆదర్శంగా తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో రామచంద్రపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి, రాయల చెరువు సర్పంచ్ మురగయ్య, పివిపురం సర్పంచ్ టెండూల్కర్, శేషాద్రి రెడ్డి, మునేంద్ర బాబు, వాణి జ్య విభాగ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, తాటిరెడ్డి వెంకటరెడ్డి, గిరిధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, ఇరగం రెడ్డి, అనుపల్లి పంచా యతీ సర్పంచ్ సాంబ యాదవ్, రాజారెడ్డి, ఎస్సీ నాయకులు వెంకటేష్, పాటూరు నాదముని, రవి రెడ్డి, విమాల్ రెడ్డి, శంకర్ రెడ్డి,శశి రాయల్ ,బాలచంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి, చిరంజీవి నాయుడు, భాస్కర్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తర క్రియల్లో పాల్గొన్న కామిరెడ్డి

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని దొడ్లవారిమిట్ట గ్రామానికి చెందిన అందిలి నాగూరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం నాడు దొడ్లవాటిమిట్ట గ్రామం నందు నాగూరయ్య ఉత్తర క్రియల్లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. అయన వెంట వైసీపీ యువ నాయకులు గంజి దయా కృష్ణా యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా బీజేపీ నేత జన్మదిన వేడుకలు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పాలచురు గ్రామానికి చెందిన తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు మండలలోని తల్వాయిపాడు గ్రామంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు ఆయనకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆ భగవంతుడుని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు, మాజీ మండల అధ్యక్షులు గోగుతట్టు మురళి, జనసేన మండల అధ్యక్షులు మల్లాం విజయ్, బిజెపి నాయుకురాలు కవిత, వరలక్ష్మి, బుజ్జమ్మ, లక్ష్మి నాయకులు భరత్, గణేష్, కైలేష్, సుబ్రహ్మణ్యం, వీరయ్య, వెంకయ్య పృథ్విరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



**చౌడేపల్లిరూరల్మేజర్ న్యూస్:** స్థానిక బస్టాండ్ నందు వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు బస్టాండ్లోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జెండాను ఎగరవేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం చిత్తూరులో తలపెట్టిన కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు కళ్యాణ్ భరత్ రవిచంద్ర రెడ్డి జంగారెడ్డి కృష్ణారెడ్డి శ్రీరాములు బాబు శంకర్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి వాసవీ వనిత క్లబ్ ఆర్థిక సాయం



**చౌడేపల్లిరూరల్మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి వాసవి వనిత క్లబ్ ఆర్థిక సాయం అందించింది ఇటీవల చౌడేపల్లి కి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు దీంతో అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు వాసవి వనిత క్లబ్ గారు అధ్యక్షుడు ఐఎం రామ్ కుమార్ ఆఫీసర్ నాగలక్ష్మి అధ్యక్షులు శ్రీనాథ్ నాగలక్ష్మి లోకేష్ అమర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిని కాపాడండి - చిటతూరు గ్రామస్తులు



**తొట్టంబేడు మేజర్న్యూస్:** తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామ అరుంధతి వాడ నందు సర్వే నెంబర్ 152-23 లో 0.04 సెంట్ల భూమి ఉంది. ఇది గ్రామకంఠం కావున దీనిలో అంగన్వాడీ స్కూల్ నిమిత్తం కొరకు కేటాయించిన స్థలం. గతంలో ఈ స్థలంలో అంగన్వాడీ స్కూల్ నిమిత్తం ప్రపోసల్ పెట్టడం జరిగింది. ఈ స్థలం విషయంలో గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నేతలు కబ్జా చేశారు. ఆ విషయంలో అప్పుడు స్పందనలో పెట్టడం జరిగింది. అప్పుడు వి. ర్. వో గారు హద్దులు వేయడం జరిగింది. కానీ ఎన్ని చేసిన ఇప్పుడు అదే టీడీపీ నేతలు వాళ్ల ప్రభుత్వం వచ్చిందని దానిని కబ్జా చేయడం కోసం చూస్తున్నారు కావున ఈ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి అని గ్రామపెద్దలు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందచేశారు. దయచేసి ప్రభుత్వ భూమిని కాపాడాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థులు పరీక్షల భయాన్ని విడనాడాలి-హెచ్ఎం

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** విద్యార్థులు పరీక్షల సమయంలో భయాన్ని విడనాడాలని వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. బుధవారం పాఠశాల వార్షికోత్సవం జరిగింది. వార్షికోత్సవపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం ఆసన్నమైనదని, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని కోరారు. వార్షికోత్సవంలో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు ఓం ప్రకాష్ యాన్యువల్ స్పోర్ట్స్ డే కు సంబంధించినటువంటి పదివేల రూపాయలు బహుమతులను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమం అత్యంత వైభవంగా జరగడంతో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది వైఎస్ జగనే

**- శ్రీకాళహస్తి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్**



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలో నెట్టింది. జగన్మోహన్ రెడ్డి పరిపాలనే అని టీఎన్ఎస్ఎఫ్ నేత కోపకల్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్ రూ. 2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ. 989 కోట్లు, పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ రూ. 450 కోట్లు బకాయిల పెట్టి, బెంగళూరు ప్యాలస్ లో కూర్చొని నీచరాజకీయాలు నడుపుతున్న వైసీపీ నాయకుడు జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 9 నెలలు వ్యవధిలో 6.5 లక్షలు కోట్ల పెట్టుబడులను ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది. ఈ యొక్క పెట్టుబడుల వల్ల దాదాపు నాలుగు లక్షలు నిరుద్యోగ యువత భవిష్యత్తు మారబోతుంది గతంలో మీరు పరిపాలించే సమయంలో మీరు తెచ్చింది ఏంటి యూట్యూబర్లు అని పిలిచి ఎం ఓ యూ లు చేసుకోవడమా... అదేవిధంగా దావోస్ సదస్సుకి మీరు ఎందుకు వెళ్ళలేదు అంటే బాధ్యత లేకుండా కోడిగుడ్డు కథ చెప్పటమా మీరు చేసిన అభివృద్ధి. విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసింది నువ్వు కాదా జగన్ నీ తండ్రి వైఎస్సార్ తీసుకొచ్చిన ఫీజు రీఎంబర్సుమెంటు పథకాన్ని రద్దు చేసింది నువ్వు విద్యార్థుల స్కాలర్ షిప్ ను రద్దు చేసి విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో విద్యార్థులను మోసం చేసింది నువ్వు కాదా అని తెలిపారు. మీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా యువత గంజాయి మత్తుకు బానిసలు అవుతుంటే కనీసం వాటిని సప్లై చేసే వాళ్ల మీద చర్యలు తీసుకోకుండా వారికి విచ్చలవిడిగా స్వేచ్ఛను ఇచ్చి ఎంతోమంది యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసింది నువ్వు నువ్వా యువత భవిష్యత్తు గురించి మాట్లాడేది. నీ యొక్క రాజకీయ స్వార్ధం కోసం నాడు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గారు ఒక మహా సంకల్పంతో ప్రవేశపెట్టినటువంటి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో అవినీతి జరిగిందని అబద్ధపు ప్రచారం చేసి స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ ని పూర్తిగా నిర్వీర్యం చేసింది నువ్వు కదా.. నీవు తీసుకున్న దుర్మార్గపు నిర్ణయాలు వల్ల నీ ఆలోచన విధానాల వల్ల ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు... ఎన్ సి ఆర్ బి నివేదిక ప్రకారం 2,100 విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని బలవంతపు మరణాలకి పాల్పడడం జరిగింది. దీనికి నువ్వేం సమాధానం చెబుతావు జగన్ రెడ్డి దాదాపు ఆరు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఆనాటి ప్రభుత్వం నిరుద్యోగ భృతి తో వారికి ఆర్థిక సహాయం చేస్తుంటే నిర్ధాక్షణంగా ఆ యొక్క నిధులను దారి మళ్లించి ఆ యొక్క పథకాన్ని రద్దు వేశావు ఇది నీకు న్యాయమేనా. 2.30 లక్షలు ప్రభుత్వ ఉ ద్యోగాలు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాను అని అదేవిధంగా మెగా

## కన్నుల పండువుల పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**చౌడపల్లి రూరల్ మేజర్న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి యందు ఈ రోజు ఘనం గా పదవ తరగతి విద్యార్థుల వీడ్కో లు సమావేశం మరియు వార్షికో త్సవం ఘనంగా నిర్వహించారు విద్యా ర్థులు ఉల్లాసంగా ఉత్సా హంగా ఈ కార్యక్ర మంలో పాల్గొని ఆట పాటలతో అలరించారు విద్యా ర్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ బాగా చదివి మంచి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు కమిటీ చైర్మన్ సుధాకర్ గారు ప్రసంగిస్తూ ఉత్తమమైన జీవితాన్ని మీరు అనుభవించాలంటే చదువులో రాణించాలని తెలియజేశారు జ్ఞాన జ్యోతి ట్యుటోరియల్స్ నిర్వాహకులు జే ప్రభాకర్ డి రోహిత్ వీరి స్నేహితుడు సుజన్ రాజు దాతృత్వముతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా పరీక్షా సామాగ్రిని దాదాపుగా 15 వేల రూపాయల సామాగ్రిని అందించి ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు సుజన్ రాజు ఆయన చేసే సేవా కార్యక్రమాలు ఎక్కడ చెప్పుకోడు ఎక్కడికి రాడు ఆయన మిత్ర బృందం ద్వారానే సహాయం చేస్తున్నాడు అదేవిధంగా ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం తెచ్చుకున్న విద్యార్థికి 5000 రూపాయలను రెండవ స్థానం తెచ్చుకున్న విద్యార్థికి 3,000 రూపాయలను మూడవ స్థానం తెచ్చుకున్న విద్యార్థికి ?2000 ఆర్థిక సాయం చేస్తానని చెప్పాడు వీరి దాతృత్వాన్ని ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందిస్తూ ఘనంగా సన్మానించారు



## చియ్యవరంలో జ్వరాలపై సర్వే

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు చియ్యవరం గ్రామంలో బుధవారం ముందస్తు ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటి సర్వే చేయడంతో పాటు రెండు రోజులు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జ్వర పీడితులను గుర్తించే ప్రయత్నం చేశారు. ఈ నెల 10వ తేదీన చియ్యవరం గ్రామానికి చెందిన కనుపూరమ్మ, ప్రసాద్ లు జ్వరంతో బాధపడుతూ కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. ఇటీవల చియ్యవరంలో విష జ్వరాలు విజృంభించిన నేపథ్యంలో అలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా వైద్యాధికారులు శివకుమార్ రెడ్డి, మాధవుడు ముందస్తుగా ఫీవర్ సర్వే, శిబిరాలు నిర్వహించి.. మెరుగైన వైద్యం కోసం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. రోగాలు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శి అంకయ్య ఆధ్వర్యంలో పారిశు ధ్యం మెరుగుకు చర్యలు తీసుకున్నారు.



## ఎమ్మెల్యే చొరవతో తీరిన తాగునీటి కష్టాలు



**పెద్దపంజాణి మేజర్ న్యూస్:** పెద్ద పంజాణి మండలం రాజు పల్లి పంచాయతీ పరిధిలోని సొన్నేపల్లి గ్రామంలో ఎట్టకేలకు నీటి కష్టం తీరింది. గతంలో ఉన్న బోరులో నీరు అడుగంటు తుండడంతో ఈ వేసవిలో నీటి సమస్య తలెత్తుతుందని గ్రామస్తులు గుర్తించారు. తమ గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి గ్రామస్థులు సమస్య విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నీటి సమస్య పరిష్కారానికి జెడ్పి నిధుల నుండి రూ. 3 లక్షలు మంజూరు చేయించారు. బుధవారం అధికారులు మోటర్ మరియు పైప్ లైన్లను అమర్చగా నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేసవిలో తమ గ్రామానికి నీటి కష్టాలు తప్పినట్టేనని ఎమ్మెల్యేకు సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో గౌతమ్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, బూత్ కన్వీనర్ చందు, బద్రి, జయపాల్ రెడ్డి, నాగరాజ, శ్రీనివాసులు, జగదీష్ తదితరులు ఉన్నారు.

## ఫీజు పోరుకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వైసిపి తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమానికి వెదురుకుప్పం మండలం నుండి వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు రాధికా పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు తరలి వెళ్లారు. ప్లే కార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మితో కలిసి తరలి వెళ్లారు.

## యువత పోరుకు తరలిన వైఎస్ఆర్సీపీ నాయకులు



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** చిత్తూరులో జరిగిన యువత పోరుకు రొంపిచెర్ల మండలం నుంచి వైఎస్ఆర్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు గురువారం తరలి వెళ్లారు. యువత పోరులో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాష, జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ, మండల కన్వీనర్ చెంచు రెడ్డి, ఎంపీటీసీలు రమణమ్మ, సిరాజున్నిసా, సర్పంచ్ లు హేమలత, నాగిరెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, బాబు, కరీముల్లా, రకీబ్, మంజూర్, గురు, రాజేంద్ర రెడ్డి, వెంకట రత్నం, సుధాకర్ రెడ్డి, కుమార్ రెడ్డి, రవీంద్ర, సురేంద్ర నాయుడు, రమణయ్య, గురుస్వామి, ఉమాపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బొమ్మయ్యగారి పల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి అన్నారు. బుధవారం బొమ్మయ్య గారి పల్లె ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతి మలుపు లాంటిదని అన్నారు. బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు సాధించే మార్కులను బట్టి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.అఫీజుల్లా, రెడ్డెప్ప నాయుడు, రమేష్, వెంకట నారాయణ, సుధాకర్, కళ్యాణి, స్వర్ణలత, ప్రకాష్, రంగారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సుశీలమ్మకు శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం18వ వార్డు సుశీలమ్మ శివైక్యం చెందారు. వారి పార్థివ దేహానికి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఏర్పేడుకు చెందిన మాజీ పాలక మండలి సభ్యులు జల్లి కృష్ణయ్య వాళ్ల వదిన జల్లి చెంగమ్మ శివైక్యం చెందారు వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వాళ్ళ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఉపాధి పనులపై 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**శాంతిపురం మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 17వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం కుప్పం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆవరణలో డ్వామా పిడి రవికుమార్ అధ్యక్షతన బుధవారం 17వ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు 23 24 ఆర్థిక సంవత్సరానికి ఖర్చు అయిన మొత్తం రూపాయలు 9. కోట్ల60. లక్షల 93 వేల.460 రూపాయలు ఖర్చు జరగడం జరిగింది అని ఈసీ జ్యోతి తెలిపారు మండలంలో చిన్న చిన్న సమస్యలను సరిదిద్దుకోవాలని పిడి అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ డి రత్నం ఎ ఆర్ పి మల్లికార్జున్ ఏపీవోలు హరినాథ్ గుణశేఖర్ టెక్నికల్ అసిస్టెంట్లు ఎస్ఎం గిరిజ బాలాజీ తిమ్మరాయప్ప రాజు వెంకటేష్ కంప్యూటర్ ఆపరేటర్స్ చంద్రకళ సుస్మిత ఫీల్డ్ అసిస్టెంట్లు శేఖర్ శివ టిడిపి మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ డి ఆర్ పి లు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనుల పరిశీలన

**శాంతిపురం మేజర్‌న్యూస్:** కదిరిముత్తనపల్లి గ్రామంలో ప్రారంభం కానున్న పెద్దదేవర జాతర సందర్భంగా ఎక్కువ సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వస్తున్నందున చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో ఎ.పి.ఆర్.కుమార్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిరోజు సుమారు 40 నుంచి 50 వరకు పారిశుద్ధ్య కార్మికులను వినియోగించి శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయం పరిసర ప్రాంతాలలో శుభ్రం చేయుట, బ్లీచింగ్ చేయుట మరియు ఫాగింగ్ చేయుట చేపడుతున్నట్టు ఎంపీడీవో తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తున్నందున పారిశుద్ధ్య పనులలో లోపం లేకుండా ఎక్కువ సంఖ్యలో చెత్త బుట్టలు ఏర్పాటు చేయడం జరిగినదని దీనిని అందరు గమనించి ఎక్కడా కూడా అపరిశుభ్రతకు తావు లేకుండా వ్యవహరించి గ్రామ పంచాయతికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజునాథ్ పాల్గొన్నారు.



## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన శ్రీదేవి రెడ్డి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగ అధికార ప్రతినిధి కమలాపురం శ్రీదేవి రెడ్డి గురువారం తిరుపతిలోని ఆయన నివాసంలో కలిశారు. ఆయన పుష్ప గుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. రొంపిచెర్ల మండలం, జాండ్లవారిపల్లి గ్రామపంచాయతీ, దుస్సావాండ్ల పల్లెకు చెందిన కమలాపురం రవీంద్రనాథ్ రెడ్డి భార్య కమలాపురం శ్రీదేవి రెడ్డి ఏపీ హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఈమె వైఎస్ఆర్సీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, రాష్ట్ర వైఎస్ఆర్సీపీ మహిళా విభాగంలో అధికార ప్రతినిధిగా నియమించారు. ఆమె మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జీవితాంతం రుణ పడి ఉంటామని తెలియజేశారు. వైఎస్ఆర్సీపీ లో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ఆమెకు సూచించారు. ఆమె వెంట భర్త కమలాపురం రవీంద్రనాథ్ రెడ్డి ఉన్నారు.



## తాగునీటి సమస్యపై స్పందించిన ఎంపీడీఓ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కడపల్లి గ్రామపంచాయతీలోని పొడుచేన్లు గ్రామంలో త్రాగునీటి సమస్య గురించి ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ గ్రామస్థులు వారి బాధను విన్నవించారు. ఈ సమస్య పై స్పందిస్తూ ఎంపీడీవో కడపల్లి పంచాయతీ కార్యదర్శి అంజాద్ ను పోడుచెండ్లు గ్రామం లో త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామంలో ఉన్న బోరుకు నూతన మోటర్‌ను వేసి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. ఎంపీడీవో వారి సూచన మేరకు బోర్ కు కావలసిన మోటారు సమకూర్చి గ్రామ నీటి సమస్య పరిష్కారం చూపారు. ఈ విషయంపై పొడుచేన్లు గ్రామస్తులు స్పందిస్తూ ఒక బోరు మోటారు పంప్ సెట్,కేబులు వైరు, స్టాటరు మంజూరు చేసి త్రాగు నీటి సమస్య పరిష్కారం చేసినందుకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## నగరిపై ప్రత్యేక దృష్టి

**నగరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా యస్. పి మణికంఠ చాందోలు ఐ.పి.యస్ ఆదేశాల మేరకు నగరి సబ్-డివిజ్ పోలీస్ అధికారి సయద్ మహమద్ అజీజ్ అధ్యరం లో.నగరి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు, వేగ నియంత్రణ కోసం ప్రజల సహకారంతో. బారికేడ్లు ఏర్పాటు చేయడం జరుగుతంది. అందులో భాగంగా నగరి డీఎస్పీ ఆధ్వర్యంలో నగరి పట్టణంలో వేగ నియంట్రరణ కోసం మునిపల్ ఆఫీసు మరియు స్టేట్ బ్యాంక్ వద్ద మొబైలు బారికేడ్ లు ఏర్పాటుచేయడం జరుగుతంది. పట్టణంలో ట్రాఫిక్ దృష్టిలో వుంచుకొని, టవర్ క్లాక్ జంక్షన్ నుండి ఓం శక్త గుడి వైపు గావెళ్ళే తిరుపతి, పుత్తూరు మరియు ఇరర బస్సులను ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు మరియు మధ్యాహ్నం3 గం నుండి రాత్రి 9 గం వరకు నాగలాపురం రోడ్లుమీదుగా మళ్లించడం జరిగింది. త్వరలో పట్టణం లోని ప్రధాన ప్రదేశాలలో వన్ సైడ్ పార్కింగ్ ఏర్పాటుచేయడం జరుగుతంది. ప్రజలకు సాంకేతిక పైన అవగాహన కలిగించి వారి ద్వారా ముఖ్యమైన ప్రదేశంలో సి సి కెమరా ఏర్పాటు చేసి దొంగతనాల నివారణ కు ప్రత్యేక చర్యలు చేయడం జరుగుతుంది. మహిళల పైన జరుగు నేరాలు మరియు సైబర్ క్రైమ్ ల పైన త్వరలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతంది. నగరి పోలీస్ స్టేషన్ పరిధి లోని మునిసిపాలిటీ మరియు రూరల్ మండలాలలోని అక్రమ రవాణా, గంజాయి వ్యాపారం గంజాయి వాడకం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. నగరి పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారా బహిరంగ ట్రపదేశాలలో మద్య సేవించడం అతివేగంగా వాహనాలు నడపడం, అక్రమ రవాణాలు మరియు అసాంఘిక కార్యకలాపాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది.

## బడుగుమాకులపల్లి వారపు సంత బహిరంగ వేలం నిర్వహణ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కెనమాకులపల్లి గ్రామ సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి జి.అశ్వత్థ నారాయణ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఏ.వి.జయరాం ఆధ్వర్యంలో బడుగుమాకులపల్లిలో ప్రతి ఆదివారం జరిగే వారపు సంత బహిరంగ వేలమును బుధవారం నిర్వహించారు. బడుగుమాకులపల్లి వారపు సంతలో నిర్వహిస్తున్న పశువుల సంత అవుపేడతో సహా వేలము ద్వారా వి.కోట కు చెందిన ఎన్.శ్రీనివాసులు రూ 11,15,000 లకు దక్కించుకున్నారు.వారపు సంత అంగళ్లు గేటును వేలము ద్వారా శాంతిపురం కు చెందిన వి.సుబ్రహ్మణ్యం రూ 4,80,000 లకు ఆటోలకు, ప్రైవేటు వాహనముల రుసుములు గేటును వేలము ద్వారా రేగడిదిన్నె పల్లి గ్రామానికి చెందిన గణేష్ 5,30,000లకు దక్కించుకున్నారు. గొర్రెలు, కోళ్లు సంతను వీ.కోట కు చెందిన గీతమ్మ 5,35,000ల కు దక్కించుకున్నారు. ఈ బహిరంగ వేలము ద్వారా హెచ్చు దారులు దక్కించుకున్నారు. కెనమాకులపల్లి గ్రామపంచాయతీకి వారపు సంత వేలం ద్వారా మొత్తం 26,60,000 రూపాయల ఆదాయం వచ్చిందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ వేలములో చిత్తూరు జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఈవోపీఆర్డి బి.ఆర్.రవి నాయక్, కెనమాకులపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది, కేదార్నాథ్, మురళి రమేష్, శివ, రాజారెడ్డి, దేవరాజు ,బాల చంద్రబాబు, పలువురు టిడిపి నాయకులు వేలంపాట దారులు పాల్గొన్నారు.

